teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 61 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 5 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## పరీక్ష పే చర్చ' 3.53 కోట్ల రిజిస్ట్రేషన్లు

ప్రధాని మోదీ ప్రతిష్టాత్మక కార్యక్రమం.. గిన్నిస్ రికార్డు సృష్టించిన కార్యక్రమం



05

# ప్రజావాణి దరఖాస్తు.. జాడేది..?



రెడ్డి శేఖర్ దరఖాస్తుదారుడు




## నా హక్కు వినియోగంలో "డిఈఓ" అలసత్వం..

## డిఈఓ ఆఫీస్లో ప్రజావాణి దరఖాస్తులకు చర్యలు..?





- పలు మార్లు సూపర్నెంట్ని కలిస్తే లెటరే లేదంటూ సమాధానం..!
- కలెక్టర్లే ఎండార్స్ చేస్తే.. కనీసం పట్టించుకోరా..?
- పౌర హక్కులంటే.. పట్టింపు లేదా..!
- కలెక్టర్ ముందు డిఈఓతో ముఖా ముఖి చర్చకు సిద్ధం
- జిల్లా కలెక్టర్ స్పందించాలి.. డిఈఓని సస్పెండ్ చేయాలి
- పిర్యాదుదారుడు రెడ్డి శేఖర్ డిమాండ్

- హనుమకొండ జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్)




డిఆర్ఓ వై.వి గణేష్ కి ఇచ్చిన దరఖాస్తు (మాయం)

## గూగుల్‌తో చేతులు కలిపిన జీహెచ్ఎంసీ

- పాలనలో విప్లవాత్మక మార్పులకు గ్రేటర్ అడుగులు
- పౌర కేంద్రీకృతగా ప్రాజెక్ట్ అమలు
- సాంకేతికత దన్నుగా పౌర సమస్యలకు పరిష్కారం
- జీహెచ్ఎంసీ-గూగుల్ భాగస్వామ్యంతో పైలట్ ప్రాజెక్ట్




## కాళేశ్వరంపై బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ



- నివేదిక ఊహించిందే, అరెస్టులకు భయపడొద్దు
- ప్రాజెక్టు పనికిరాదన్నవాడు అజ్ఞాని
- ప్రజలకు దాని ప్రయోజనాలు వివరించండి
- కాంగ్రెస్ కమిషన్ నివేదికతో మాకు నష్టం లేదు
- న్యాయపరంగా ఎదుర్కొంటాం: కేసీఆర్
- న్యాయపోరాటానికి సిద్ధం : కేసీఆర్

02




## ములుగు అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్

- కేబినెట్ సమావేశంలో మంత్రి సీతక్క ప్రతిపాదనలు
- సీతక్క ప్రతిపాదనలను అటవీశాఖ పచ్చజెండా

ములుగు, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ సమావేశాల్లో మంత్రి సీతక్క సుధీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ములుగు అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్

మిగతా 2 లో

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ నివేదిక ఆమోదం



- నివేదిక భవిష్యత్తుపై ఉత్కంఠ
- అసెంబ్లీలో చర్చకు సిద్ధమైన నివేదిక
- ప్రభుత్వం తదుపరి చర్యలపై దృష్టి

హైదరాబాద్, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై నియమించిన నిపుణుల కమిషన్ నివేదికను క్యాబినెట్ ఆమోదించింది. ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మీడియాకు వెల్లడించారు. ఈ నివేదికను త్వరలో శాసనసభలో చర్చకు పెట్టి,

మిగతా 2 లో



## బీసీ రిజర్వేషన్లపై కవిత దీక్ష విరమణ

- హైకోర్టు ఆదేశాలతో వెనక్కి
- ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటన
- లోకల్ బాడీ ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరిక
- ఈ మేరకు కవిత సంచలన వ్యాఖ్యలు

05

## రాష్ట్రంలో కాళేశ్వరం అంశం కలకలం

- కాళేశ్వరం అంశంపై బీఆర్ఎస్ కీలక నిర్ణయం
- నేడు హరీష్ రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- మంత్రివర్గంలో నివేదికపై చర్చ
- నివేదికలో కేసీఆర్, హరీష్ రావు పేర్ల ప్రస్తావన




హైదరాబాద్, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కాళేశ్వరం అంశం కలకలం రేపుతోంది. సోమవారం కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేడు తెలంగాణ భవన్ వేదికగా కాళేశ్వరంపై ఆ పార్టీ నేత హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

మిగతా 2 లో

## ఛలో ఢిల్లీ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

ఢిల్లీకి బయలు దేరిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు



.. వివరాలు 2లో




## రూ. 792 కోట్లతో "పాన్" 2.0 ప్రాజెక్ట్

- ఎల్‌టీఐమైండ్‌ట్రీ సంస్థకు కేంద్రం అప్పగింత
- పాన్, టాన్ సేవలు మరింత వేగవంతం
- ఒకే పోర్టల్‌లో పాన్, ఆధార్ లింకింగ్
- 18 నెలల్లో ప్రాజెక్ట్ పూర్తి లక్ష్యం
- సేవల నాణ్యతను మెరుగుపరచడమే ఉద్దేశ్యం

05

## వర్షాలపై సీఎం స్పెషల్ మీటింగ్




- లోతట్టు ప్రాంతాల ప్రజలకు సహాయం అందించాలి
- ఈ మేరకు అన్ని కలెక్టర్లకు ఆదేశాలు

హైదరాబాద్, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ తో సహా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో

మిగతా 5 లో

# ప్రజావాణి దరఖాస్తు..
# జాడేది..




## నా హక్కు వినియోగంలో "డిఈఓ" అలసత్వం..

హనుమకొండ జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్) : గత కొంత కాలంగా హనుమకొండ జిల్లా డిఈఓ కార్యాలయంలో స. హ చట్టం పరిధిలో ఓ దరఖాస్తుదారుడు న్యాయపరమైన, చట్టపరమైన పోరాటం చేస్తున్నాడు. జిల్లాలోని ఎన్నో ప్రైవేట్ పాఠశాలలలు విద్యా చట్టాలకు విరుద్ధంగా కొనసాగుతున్న సంఘటనల పట్ల స్పందించిన ఆ వ్యక్తి న్యాయపరమైన పోరాటానికి సిద్ధమాయ్యడు. విధుల పట్ల, బాధ్యతల పట్ల అధికారుల నిర్లక్ష్యం ఉందని అ బి ప్రా యం తో వాస్తవాలను బట్టబయలు చేయడానికి కంకణం కట్టుకున్నాడు.. కానీ ఈ డీఈఓ కార్యాలయంలో సమాచారం ఇవ్వకుండా ఉ ఒడడానికి సకల ప్రయత్నాలతో ఉద్దేశ్య పూర్వకంగా అడ్డు పడుతున్నారని అభిప్రాయపడు తున్నాడు అట్టి దరఖాస్తుదారుడు.



వివరాల్లోకి వెళ్తే.. హనుమకొండ జిల్లాలోని జిల్లా విద్యా కార్యాలయంలో రెడ్డి శేఖర్ అను సోషల్ ఆక్టివిటీస్ సమాచార హక్కు చట్టం 2005 ద్వారా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల తాలూకు, జిల్లా విద్యాధికారి బాధ్యతలు, విధులు, చేసిన పనుల తాలూకు సమాచారం చట్టంలోని సెక్షన్ 6(1) ప్రకారం కోరగా పీఐఓ సెక్షన్ 6(3) ప్రకారం మండల విద్యా అధికారులకు సమాచారం అందించాల్సిందిగా మొదట ఆదేశించినట్లు గడువు లోపు (30రోజులు) ఎలాంటి సమాచారం రానందున అనంతరం దరఖాస్తుదారుడు సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ చేయగా దానికి సరైన గడువులో సమాచారం అందించకపపోవడం జరిగిందని రెడ్డి శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఆ సమయంలో రాష్ట్ర సమాచార కమిషన్ లో ఒక్క కమిషనర్ కూడా లేనందున.. జిల్లా సమాచార దరఖాస్తుల సమన్వయ అధికారి ఐన జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తే అప్పుడు పీఐఓ మొదట స్పందించి ఏపీ సమాచార కమిషన్ తీర్పు ఆధారంగా సమాచారం ఇవ్వలేం అని బదులు ఇవ్వడం జరిగిందని.. అట్టి బదులకు స్పందించి ఇది పక్కదోవ పట్టించే విధమైన బదులు అని వివరణ మరియు ఆధారాలతో కూడిన దరఖాస్తును మరల కార్యాలయంలో అందించగా కార్యాలయ పీఐఓ, జిల్లా విద్యాధికారి స్పందించడం కరువైందని.. నిర్లక్ష్యం.. వారు కావాలనే ఆలస్యం చేస్తున్నట్లు గ్రహించి మరల జిల్లా కలెక్టర్ కి దరఖాస్తు పెట్టడం జరిగిందని రెడ్డి శేఖర్ తెలిపారు. ఐతే అప్పుడు డిఈఓ కార్యాలయం నుండి ఒక లెటర్ వచ్చింది.. అందులో ఈ సారి (ఏపీ సమాచార కమిషన్ తీర్పుకి వివరణ ఇవ్వడంతో.. మరో సమాచార నిరకరణకు దారి వెతికారా..?) 2015 సంవత్సరంలో హై కోర్ట్ లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఒక పిల్ వేసింది.. అది నేటికి పెండింగ్ లో ఉంది కనుక సమాచారం ఇవ్వడం కుదరదు అని సారంశం ఉందని రెడ్డి శేఖర్ అన్నారు. కానీ నేను అడిగిన సమాచారానికి.. అట్టి కేసుకు సంబంధం ఏంటి.. కోర్ట్ జిల్లా విద్యా అధికారులకు గానీ, జిల్లా కలెక్టర్లకు గానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, రాష్ట్ర విద్యాశాఖకు గానీ ప్రైవేట్ పాఠశాలల సమాచారం ఆర్టీఐ దరఖాస్తుదారులకు అందించవద్దు అని కోర్టు ఇచ్చిన ఆదేశాలను, ధ్రువ పత్రాలను మరియు కేసుకు నా దరఖాస్తులకు గల సంబంధాన్ని తెలుపాల్సిందిగా వివరణ కోరగా నెలలు గడుస్తున్నా.. నేటికి స్పందించలేదని రెడ్డి శేఖర్ ఆవేదన వెళ్ళబుచ్చారు. జిల్లా కలెక్టర్ న్యాయం చేస్తారని.. హక్కు అమలుకు చర్యలు తీసుకుంటారని నమ్మి వారికి డిఈఓపై పిర్యాదు చేయగా కలెక్టర్ మళ్ళీ మళ్ళీ డిఈఓకే ఎండార్స్ చేస్తూ పరోక్షంగా కలెక్టర్ కూడా నా హక్కు అమలు ఆలస్యానికి కారకులు అయ్యారని బాధను వెళ్ళబుచ్చారు రెడ్డి శేఖర్. ఇది ఇలా ఉంటే.. రెండు నెలల క్రితం ప్రజావాణిలో డిఆర్ఓ/అదనపు కలెక్టర్ వై.వి గణేష్ కి పిర్యాదు చేయగా అప్పటికప్పుడు డిఈఓ కి ఎండార్స్ చేస్తూ వారికి అందివ్వగా ఆ దరఖాస్తు డిఈఓ కార్యాలయంలో సూపర్నెట్ కి నేటికి లభించలేదు.. దానిపై చర్యలు శూన్యం అని అన్నారు దరఖాస్తుదారుడు. అలాగే అప్పటి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు ఇట్టి విషయం పై సమగ్ర ఆధారాలతో దరఖాస్తు ద్వారా పిర్యాదు చేయగా అట్టి దరఖాస్తును డిఆర్ఓ/అదనపు కలెక్టర్ వైవీ గణేష్ కు ఎండార్స్ చేశారు.. ఆ సందర్భంలో డిఆర్ఓ నన్ను నా దరఖాస్తుపై చాలా సేపు పలు ప్రశ్నలు అడిగిగారని.. అన్నింటికీ సమాధానం ఇచ్చానని.. సమగ్ర దరఖాస్తు సమర్పించానని.. రిసిప్ట్ కాపీ అడిగితే అవసరం లేదని డిఆర్ఓ అన్నారని.. కాగా దరఖాస్తు ఇచ్చు సందర్భంగా ఫోటో తీసుకున్నాన్నానని.. ఇట్టి దరఖాస్తు ఐతే నేటికి డిఈఓ కార్యలయం గడప తొక్కలేదని డిఈఓ కార్యాలయ ఇన్వార్డ్ వారు తెలపడం.. డిఆర్ఓ రిసీప్ట్ ఇందుకే ఇవ్వనన్నారా.. అనే ప్రశ్న తలెట్టిందని, ఇది చాలా ఆశ్చర్యానికి గురించేసిందని.. రెడ్డి శేఖర్ అభిప్రాయపడ్డారు. ఈ రెండు దరఖాస్తులు దొంగలేత్తుకపో యారా.. లేక దొంగతనం (చేసిన తప్పులు) బయటపడుతుం దని కాలం వృధా చేయడానికి పూనుకున్నారా.. అని సందేహించారు రెడ్డి శేఖర్. అనంతరం దిక్కు తోచని పరిస్థితిలో మరో ప్రజావాణి కార్యక్రమంలో మరో దరఖాస్తు చేయగా అది కూడా నెల దాటినా.. నేటికి సమాధానం.. సమాచారం.. లేదు. ఇక్కడ ప్రజావాణి దరఖాస్తులకు.. పౌర హక్కుల వినియోగంలో సమస్యలకు పరిష్కారం లేదా..? అధికారుల నిర్లక్ష్యం పై చర్యలు తీసుకోరా..? పక్క జిల్లాల్లో జిల్లా కలెక్టర్ లు ఇలాంటి సంఘటనలపై సస్పెండ్ చేస్తూ కఠినంగా వ్యవహారిస్తూ.. పౌరులకు పక్కా సేవలందిస్తుంటే.. ఈ జిల్లాలో ఇన్ని సార్లు.. చర్యలు తీసుకోవాలి.. దరఖాస్తు చేసినా.. కళ్ళముందే ఆలస్యం, నిర్లక్ష్యం కానస్తున్నా ఇక్కడి కలెక్టర్లు మళ్ళీ మళ్ళీ అదే అధికారికి ఎండార్స్ చేస్తూ వారి నిర్లక్ష్యానికి మరింత ఊతం అందించినట్లే అయ్యిందని రెడ్డి శేఖర్ అభిప్రాయపడ్డారు. ఇప్పట్టుకైనా జిల్లా కలెక్టర్ పౌర హక్కుల వినియోగంలోని సమస్యను పరిశీలించి, ఉద్యోగుల ప్రవర్తనా నియామవలిని ఆధారంగా విధులు, బాధ్యతల, చట్టపరమైన పౌర సేవల అమలు పట్ల నిర్లక్ష్య వైఖరి కనబర్చిన ఇట్టి అధికారిని సస్పెండ్ చేస్తూ.. నా దరఖాస్తులపై స్పందించాలని రెడ్డి శేఖర్ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ని కోరారు.

### కలెక్టర్ ముందు డిఈఓతో ముఖా ముఖి చర్చకు సిద్ధం : రెడ్డి శేఖర్



ఇట్టి నా దరఖాస్తుల పట్ల సవివరణకు.. సమగ్ర ఆధారాలతో జిల్లా కలెక్టర్ ముందు డిఈఓతో ముఖా ముఖి చర్చకు సైతం సిద్ధంగా ఉ న్నాను.. కలెక్టర్ స్పందించాలి, తప్పక.. తక్షణ చర్యలకు పూనుకోవాలి.. పక్క జిల్లాలో లాగా.. ఈ జిల్లాలో కూడా కఠిన చర్యలు తీసుకోని జిల్లా ప్రజలకు పాలన.. పరిపాలన పట్ల, ప్రజావాణి కార్యక్రమం పట్ల నమ్మకాన్ని పెంచాలి.

**అధికారుల నిర్లక్ష్యం వెనుక ఉన్న రహస్యం..?**

ప్రజావాణలో ఇచ్చిన దరఖాస్తు, మరొకటి కలెక్టర్ ప్రావీణ్య ఎండార్స్ చేసిన దరఖాస్తు (డిఆర్ఓ వై.వి గణేష్ కి ఇచ్చిన దరఖాస్తు) డిఈఓ ఆఫీస్ లో ఎందుకు లభ్యం కావడం లేదు. నెలలు గడుస్తున్నా వాటిపై కనీస సమాచారం లేదు.. సమాధానం లేదు ఎందుకు..?. ప్రజావాణి దరఖాస్తులకు స్పందించకుండా.. కలెక్టర్ ఆదేశాలను గౌరవించకుండా ఇంతటి నిర్లక్ష్యానికి తగిన చర్యలు ఉండవా..? చర్యలు తీసుకోరా..? కలెక్టర్ లకు జిల్లా అధికారులకు మధ్య పౌరులే నలిగిపోవాలా..? ఇక కోర్టు మాత్రమే దిక్కు అనే విధంగా జిల్లాలోని పరిస్థితులు నెలకొన్నాయి. అతి త్వరలో దీనిపై కోర్టుకు వెళ్లే ఆలోచనలో రెడ్డి శేఖర్ ఉన్నట్లు తెలియచేయడం జిల్లా కలెక్టర్ ల తీరుపై సామాన్యులకు ఎన్నో ప్రశ్నలు తలెత్తక మానదు. ఈ విషయంలో కలెక్టర్ స్పందించడం అనివార్యం.

## ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో చండీ యాగం

**నేటి నుంచి ప్రారంభం కానున్న యాగం**

**స్వయంగా నిర్వహించనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**



హైదరాబాద్, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో చండీ యాగం నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ యాగాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా నిర్వహించనున్నారు. సోమవారం యాగం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం జరిగిన పూజా కార్యక్రమంలో కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ చండీ యాగం మూడు రోజుల పాటు కొనసాగనుంది. నేటి నుంచి అధికారికంగా యాగం ప్రారంభమవుతుంది.

## కాళేశ్వరంపై బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ

హైదరాబాద్, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ సమావేశం అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరంతో ప్రజలు, రైతులకు కలిగిన ఉపయోగాన్ని మరోసారి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది కాళేశ్వరం కమిషన్ కాదని కాంగ్రెస్ కమిషన్ అని విమర్శించారు. ఈ నివేదిక వల్ల బీఆర్ఎస్ వచ్చిన నష్టం ఏమీ లేదని చెప్పారు. ఎప్పటికప్పుడు కాళేశ్వరంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో చూద్దాం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా న్యాయపరంగా ఎదుర్కొందామని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించిందే. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కొంతమంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయొచ్చు ఎవరూ భయపడొద్దు అందరూ ధైర్యంగా ఉండండి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదు అన్నవాడు అజ్ఞాని అని కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఛలో ఢిల్లీ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఢిల్లీలో చేపట్టనున్న భారీ ధర్నాలో పాల్గోనేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచి ప్రత్యేక రైల్లో సోమవారం ఢిల్లీకి బయలు దేరారు. ఈ ప్రత్యేక రైల్లో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యకర్తలతో కలిసి చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచి నాగపూర్ వరకు ప్రయాణించన్నారు. ఢిల్లీకి రైల్లో వెళ్లిన కాంగ్రెస్ పార్టీ బీసీ నేతలను, కార్యకర్తలను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఇతర ముఖ్య నేతలు కలిసి సెండ్ ఆఫ్ ఇచ్చారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిల్లు రూపొందించిన విషయం తెలిసిందే. దీన్ని పార్లమెంట్ లో అమోందించేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీలో చేపట్టిన ఉద్యమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తునా సన్నహాకాలు చేస్తున్నారు. అందులో భాగంగానే రాష్ట్ర నుంచి కార్యక్తలను పెద్ద ఎత్తునా తరలించారు. ఢిల్లీలో మూడు రోజుల పాటు ప్రత్యేక ఉద్యమ కార్యక్రమాలు ఢిల్లీలో మూడు రోజుల పాటు ప్రత్యేక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 5, 6, 7 తేదీలలో ఢిల్లీ కేంద్రంగా బీసీ రిజర్వేషన్ల పోరాటం ఉదృతం చేయనున్నారు. ఆగస్టు 5న పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించేందుకు వాయిదా తీర్మానానికి టీపీసీసీ నేతలు పోరాటం చేస్తారు. ఆగస్టు 6న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా భారీ ధర్నా. తెలంగాణ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొననున్నారు. ఆగస్టు7న తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతికి సమర్పిస్తూ వినతిపత్రాలు అందజేస్తారు.

## ములుగు అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో మంత్రి సీతక్క తన ప్రతిపాదనలను వినిపించారు. సీతక్క ప్రతిపాదనలను అటవీశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో ములుగు జిల్లా అభివృద్ధికి సీతక్క ఆధ్వర్యంలో బీజం పడింది.

**30 పడకల ఆస్పత్రి**

జిల్లా పరిధిలోని కంతనపల్లి, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల దుబ్బగూడెం వరకు రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. పాకాల కొత్తగూడెంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి క్లియరెన్స్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో ఎంతోమంది గిరిజన ప్రజలకు వైద్యం దొరుకుతుందని ఆమె సభకు వివరించారు. తాడ్వాయి, ఏటూరు నాగరం ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక సఫారీ వాహనాలు కూడా మంజూరు చేసినట్లు చెప్పుకొచ్చారు. తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు నిర్ణయంతో మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. తనకు మద్దుతు తెలిపిన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు, వైల్డ్ లైఫ్ బోర్డు సభ్యులకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూనే నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాల మనసుల్లో నుంచి తుడిచిపెట్టాలేరని సీతక్క ప్రతిఘటించారు.

## రాష్ట్రంలో కాళేశ్వరం అంశం కలకలం

మొదటి పేజీ తరువాయి

ఇవ్వనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై బ్రీఫింగ్ ఇవ్వనున్నారు. కాగా, ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై మంత్రివర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం నియమించిన అధ్యయన కమిటీ 650 పేజీల కాళేశ్వరం నివేదికను 60 పేజీల సారాంశంగా తయారు చేసింది. కేబినెట్‌కు సమర్పించిన ఈ సంక్షిప్త నివేదికలో 32 సార్లు కేసీఆర్, 19 సార్లు హరీశ్‌రావు, 5 సార్లు ఈటల రాజేందర్ ప్రస్తావన వచ్చినట్లు సమాచారం.

## గూగుల్‌తో చేతులు కలిపిన జీహెచ్ఎంసీ




హైదరాబాద్, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): నగర పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) గూగుల్‌తో చేతులు కలిపింది. నగరంలోని ప్రధాన పౌర సమస్యలను పరిష్కరించ డానికి, పౌర సేవలను మెరుగుపరచడానికి జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (జెన్ ఏఐ) (ఏఐ కంటే అడ్వాన్స్) ఆధారిత పైలట్ ప్రాజెక్ట్‌ను త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుంది.

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌ను జనరేటివ్ ఏఐ నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పానికి ఈ ప్రాజెక్ట్ ఒక ముందడుగు. సోమవారం సాయంత్రం ఈ ప్రాజెక్ట్ అమలుపై చర్చించేందుకు పురపాలక శాఖ కార్యదర్శి డా కె ఇలంబరితి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ. కర్ణన్, ఐటీ అదనపు కమిషనర్ అనురాగ్ జయంతిలు గూగుల్ క్లౌడ్ ప్లాట్ ఫాం టీమ్ తో గూగుల్ మీట్ ద్వారా వర్చువల్ సమావేశానికి హాజరయ్యారు. ఈ జనరేటివ్ ఏఐ పైలట్ ప్రాజెక్ట్ భవిష్యత్ టెక్ ఆధారిత పరిష్కారాలను అన్వేషించి, స్మార్ట్, పౌర సమస్యలపై సత్వరమే స్పందించే నగర పాలన నిర్మాణం పై దృష్టి సారించనుంది.

**ఏఐ అమలు చేసే అంశాలివే**

జెనరేటివ్ ఏఐ ఆధారిత ప్రభుత్వ, పౌర సేవలు, ప్రభుత్వ వెబ్‌సైట్ల కోసం జనరేటివ్ ఏఐ సెర్చ్ బార్‌ను వినియోగించనున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం కన్వర్సేషనల్ చాట్‌బాట్‌లు, ఏఐ సెర్చ్ టూల్స్, పౌరుల విచారణల వర్గీకరణ కోసం ఏఐ సిస్టమ్, గవర్నమెంట్ టు సిటిజన్ సేవల కోసం బ్లాక్‌చెయిన్ ఆధారిత ధృవీకరణ క్రెడెన్షియల్స్ వినియోగించాలని నిర్ణయించారు. ఏఐ ఆధారిత టెండర్ మూల్యాంకన వ్యవస్థ, ఏఐతో స్మార్ట్ పార్కింగ్ నిర్వహణ, ఏఐతో సమర్థ ఘన వ్యర్థ నిర్వహణ, పౌర దరఖాస్తుల కోసం ఆటోమేటెడ్ ఫారమ్ ఫిల్లింగ్, గూగుల్ మ్యాప్స్ ద్వారా పబ్లిక్ బస్సుల రియల్-టైమ్ ట్రాకింగ్ రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ మోడల్స్-కంప్లైంట్ హెల్త్ రికార్డుల కోసం గూగుల్ క్లౌడ్ వంటి వాటిని నిర్వహించాలని నిర్ణయించారు. నగరవ్యాప్త హెల్త్ అనలిటిక్స్ ప్లాట్‌ఫామ్, కీటక జనిత వ్యాధుల నివారణ, సత్వర వైద్య సేవలు, లేక్స్ లో చెత్త, సీ అండ్ డీ వ్యర్థాల పారబోత నివారించేందుకు పర్యవేక్షణ, ఆశా వర్కర్ల కోసం మాన్య -ఏఐ అసిస్టెంట్ వంటి సేవలను వినియోగించనున్నారు.

**పైలట్ ప్రాజెక్ట్ ఇలా**

జీహెచ్ఎంసీ డిజిటల్ పరివర్తన ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలవనుంది. విజయవంతంగా పరీక్షించిన తర్వాత, ఈ జెన్ ఏఐ ప్రాజెక్ట్ నగరవ్యాప్తంగా విస్తరించబడనుంది. హైదరాబాద్ స్మార్ట్, టెక్-ఆధారిత పట్టణ జీవనానికి ఓ నమూనాగా ఇది నిలువనుంది. గూగుల్ భాగస్వామ్యంతో జీహెచ్ఎంసీ పరిధిలో అమలు చేయనున్న జనరేటివ్ ఏఐ పైలట్ ప్రాజెక్ట్ కేవలం ఒక సాంకేతిక ప్రయోగం మాత్రమే కాదని, పౌరులందరికీ స్మార్ట్, ఆరోగ్యకరమైన, ఫ్రెండ్లీ, హైదరాబాద్‌ను నిర్మించే దిశగా ఒక ముందడుగు అని కమిషనర్ ఆర్వీ. కర్ణన్ తెలిపారు. నగర పౌరుల నిత్య జీవన ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తూ జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని కమిషనర్ తెలిపారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ నివేదిక ఆమోదం

మొదటి పేజీ తరువాయి



ప్రాజెక్టు భవిష్యత్తుపై సమగ్ర నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

**నిపుణుల కమిషన్ నివేదికలోని ముఖ్యాంశాలు**

ప్రభుత్వం నియమించిన కమిషన్, కాళేశ్వరం ప్రాజెక్టులోని ముఖ్యమైన భాగాలపై క్షుణ్ణంగా పరిశీలన జరిపింది. ముఖ్యంగా, ప్రాజెక్టులో జరిగిన డిజైన్ లోపాలు, నాణ్యతా ప్రమాణాల ఉల్లంఘనలు, ఆర్థికపరమైన అవకతవకలపై ఈ నివేదిక ప్రధానంగా దృష్టి సారించింది. కమిషన్ ప్రాజెక్టులోని పంపుహౌస్‌లు, బ్యారేజీలు, ఇతర నిర్మాణాల స్థితిగతులను సమీక్షించి, వాటిలో ఉన్న బలహీనతలను స్పష్టంగా పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ఈ నివేదిక సిఫార్సు చేసింది.

**అసెంబ్లీలో చర్చ**

క్యాబినెట్ ఆమోదం పొందిన ఈ నివేదికను తెలంగాణ అసెంబ్లీలో చర్చకు పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతిపక్ష పార్టీలతో సహా, అందరు శాసనసభ్యులకు నివేదిక కాపీని అందజేస్తామని, దీనిపై వారు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయవచ్చని ఆయన చెప్పారు. ఈ చర్చ ద్వారా ప్రాజెక్టులో జరిగిన లోపాలను బహిరంగంగా చర్చించి, రాష్ట్ర ప్రజలందరికీ నిజానిజాలు తెలియజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నివేదిక రాజకీయ పార్టీలది కాదని, నిపుణుల కమిషన్ ఇచ్చిన నిష్పాక్షిక నివేదిక అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రభుత్వం తదుపరి చర్యలు**

నిపుణుల కమిషన్ నివేదికను అసెంబ్లీలో చర్చించిన తర్వాత ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ప్రాజెక్టును పునరుద్ధరించడానికి లేదా దానిలోని లోపాలను సరిదిద్దడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించవచ్చు. ఈ చర్చలు ప్రాజెక్టు భవిష్యత్తుపై ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ప్రభుత్వం ఈ విషయంలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి కూడా సిద్ధంగా ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద, ఈ నివేదిక కేవలం ప్రాజెక్టు లోపాలపై మాత్రమే కాకుండా, రాష్ట్రంలో జల వనరుల నిర్వహణ, భవిష్యత్తు ప్రాజెక్టుల రూపకల్పనపై కూడా ప్రభావం చూపవచ్చని భావిస్తున్నారు.

# చలో ఢిల్లీ బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనలో మరో అడుగు



ములుగు, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు AICC ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో కలిసి డిల్లీకి బయల్దేరిన జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ.రవి యాదవ్, రిజర్వేషన్ కల్పించే దిశలో ములుగు జిల్లాలోని బీసీ నాయకులందరూ, సోదరులు అందరూ మద్దతుగా నిలవాలి. ఢిల్లీకి కదలివచ్చి విజయవంతం చేయగలరు. బీసీలకు 42%రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం కోరుతూ మంత్రిమండలి నిర్ణయం. స్థానిక సంస్థలతో పాటు విద్యా ఉద్యోగలా రిజర్వేషన్ల కోసం శాశనసభ ఆమోదించిన బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్, ఆగస్టు 5.6.7.తేదీల్లో ముఖ్యమంత్రి గారు,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ మినిస్టర్ పొన్నం.ప్రభాకర్ గౌడ్, నేతృత్వంలో బీసీ ప్రతినిధులతో ఢిల్లీకి వెళ్లనున్న మంత్రులు ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల సహకారంతో రిజర్వేషన్ల సాధనకు ప్రభుత్వం చిత్త శుద్ధితో ముందుకు సాగుతుంది.

# వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి పరిసరాలను, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్‌పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్‌లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్రచికిత్స గదులను, ఆయన పరిశీలించి వైద్యాధికారులు, రోగులకు అందిస్తున్న బోజన సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న వైద్యసేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని వివరించారు. ఆసుపత్రి రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, రోజుకు ఎంతమంది వైద్యసేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓపి.సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి వ్యాధితో బాధపడే వారు వస్తున్నారని వైద్యాదికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. అలాగే పాము, కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ అన్నివేళల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.


# సమిష్టి కృషితోనే సంపూర్ణతా అభియాన్లో రాష్ట్ర స్థాయి అవార్డు

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.కు టి.జి.ఓ.ల ఘన సన్మానం**



ములుగు జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): సమిష్టి కృషితోనే సంపూర్ణ తా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP), తెలంగాణ ఆధ్వర్యంలో ఆగస్టు 2న హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం మన జిల్లాకు గర్వకారణం. ఇది ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధించగలిగిన గొప్ప విజయంగా భావిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయం తో కలిసి పనిచేస్తూ, జిల్లాను అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపిద్దామని అన్నారు. అదే కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు TGOs ములుగు జిల్లా అధ్యక్షులు కూడా సంఘం తరపున సత్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనినే పరమావధిగా భావించి, అంకితభావంతో పనిచేస్తే సేవకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో TGOs జిల్లా కార్యదర్శి కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవరాజ్, కొమురయ్య, శిరీష, రాజు, విజయభాస్కర్, శైలజ, యశ్వంత్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో ఛాంపియన్షిప్ కాంస్యం పథకం విజేతకు ఘన సన్మానం




హనుమకొండ కేయు, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలనా మరియు మానవ వనరుల విభాగంలో విభాగం ప్రొఫెసర్. పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇటీవల మలేషియాలో జరిగిన పదవ ఆసియన్ పారా తైక్వాండో ఛాంపియన్షిప్ లో పాల్గొని కాంస్య పథకాన్ని సాధించిన కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ పరిశోదక విద్యార్థి మాచర్ల కృష్ణవేణి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన అధ్యాపకులు డా. చీకటి శ్రీను, డా. ఉమశంకర్, పరిశోధక విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి

**ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**

**విద్యాశాఖకి మంత్రినీ నియమించాలి**

**హన్మకొండ చౌరస్తాలో ఏభిఎస్ఎఫ్ ఆందోళన**




హనుమకొండ, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్రములో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు సోమవారం రోజున ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి ధర్నా ధర్నా చేయడం జరిగింది. అనంతరం ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రములో విద్యార్థి మరియు విద్యార్థి తల్లిదండ్రుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడంతో జరిగిందని అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు పూర్తిగా అన్యాయం చేయడం జరుగుతుందనీ మంద నరేష్ అన్నారు. విద్యార్థుల సమస్యలు చెప్పుకోవడానికి రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రిని నియమించాకపోవడం చాలా బాధాకరమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలకి మంత్రిలను నియమించుకొని కేవలం ఒక్క విద్యాశాఖకి మాత్రమే మంత్రినీ నియామంచకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులపక్షాన లేదని తేలిపోయిందనీ మంద నరేష్ అన్నారు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు అదేవిదంగా ప్రభుత్వ జూనియర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలని అన్నారు ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం చేయాలనీ అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్లను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులు చదువులు పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్లాలంటే ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వం ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయలేదు కాబట్టి విద్యార్థులే ఫీజులు కట్టాలని ప్రైవేట్ యాజమాన్యలు విద్యార్థుల ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు విద్యార్థుల ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపేయడం జరుగుతుందనీ మంద నరేష్ అన్నారు అదేవిదంగా గురకులాలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజాన్ అవ్వడంతో కొంతమంది విద్యార్థులు సైతం ప్రాణాలను కోల్పోతున్న కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాకపోవడం చాలా సిగ్గు చెటని మంద నరేష్ అన్నారు. జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రులనుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాకపోవడం చాలా బాధాకరం అని అన్నారు జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు పరిమిషన్ ఒక్క దగ్గర తీసుకొని విచ్చలవిడిగా బ్రాంచిలు ఓపెన్ చేసుకొని అధిక ఫీజులను వసూలు చేస్తున్న కానీ విద్యా శాఖ అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ రాష్ట్రనికి విద్యాశాఖకి మంత్రినీ నియమించాకపోతే అన్నారు విద్యార్థులను కూడగట్టుకొని జిల్లాలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన దీక్ష నీ చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏభి ఎస్ ఎఫ్ నాయకులు హర్షం చరణ్ పోతుల విష్ణు విజయ్ నందు విష్ణు పీటర్ శ్రీకాంత్ పవన్ అరవింద్ నవీన్ తరుణ్ గణేష్ వంశీ గోవింద్ సమ్మయ్య సూర్య సాయి శ్రావణి కళ్యాణి ప్రవలిక జ్యోతి భవాని పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ కోసం అంకిత భావంతో పనిచేయాలి

**బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




ములుగు జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలని, బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ - XI ముగింపు సమావేశం జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యం ఎంతో అమూల్యమైనది అని, అతి సున్నితమైన బాల్యానికి, వారి హక్కుల పరిరక్షణకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ - %శ×% భాగంగా సోషల్ డ్రైవ్ లో పాల్గొని 63 మంది చిన్నారులను రక్షించిన సిబ్బందిని అభినందించారు. వారందరినీ ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ వారి స్థితిగతుల ఆధారంగా వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవని, జిల్లాను బాలకార్మిక రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ వంతు పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న చిన్నారుల్లో ఒత్తిడిని నివారించేందుకు ప్రత్యేకంగా చేపట్టిన "బాల్యం పై భరోసా" కార్యక్రమం సాగుతున్న తీరుతెన్నులను సంబంధిత టీం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలను సునిశితంగా పరిశీలించి అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలు, ఒత్తిడిలో ఉన్న చిన్నారులను గుర్తించి జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాల్లో ఉన్న వివిధ సమస్యలను కేటగిరీల వారీగా విభజించి నివేదికను రూపొందించి సమర్పించాలని సూచించారు. ముందుగా ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమాధికారి తుల రవి

స్వాగతోపన్యాసం చేస్తూ ఆపరేషన్ ముస్కాన్ - XIలో భాగంగా పోలీస్, కార్మికశాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగము & చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల క్షేత్ర స్థాయి సిబ్బంది జులై 1st తారీఖు నుండి జులై 31st వరకు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారని అన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా నెల రోజుల పాటు వివిధ కేటగిరీలకు చెందిన 63 మంది చిన్నారులను సంరక్షించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ గా వ్యవహరించిన డిఎస్పీ కిషోర్ మాట్లాడుతూ, జిల్లాలో ములుగు ఏటూరునాగారం పోలీస్ సబ్ డివిజన్ల వారీగా ఈ స్పెషల్ డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలు ఎంతో సమన్వయంతో నిర్వహించారని అన్నారు. ఫీల్డ్ లో రెస్క్యూ చేసిన పిల్లలను పనిలో పెట్టుకున్నవారిపై చట్టపరంగా కేసులు పెట్టడం జరిగిందని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మికులు, ఒప్పంద బాల కార్మికులు, బడి బయటి బాలలు, బాల్య వివాహాలు, POCSO వంటి వివిధ కేటగిరీలకు చెందిన 63 మది బాల బాలికలను రక్షించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా బాల కార్మికులు గా గుర్తించిన 22 మంది పిల్లలకు సంబంధించి 15 మంది ఓనర్లపై సహాయ కార్మిక అధికారి గారి సమన్వయం తో కేసులు పెట్టి 15 FIRలు, కార్మిక శాఖ పరిధిలో 7 IR లు చేయడం జరిగిందని వివరించారు. ఈ 63 మంది చిన్నారుల విషయంలో బాలల న్యాయ చట్టం ను అనుసరించి తదుపరి ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు సహాయ కార్మిక అధికారి వినోద, ఏటూరునాగారం పోలీసు సబ్ డివిజన్ ల పరిధిలోని పోలీసు సిబ్బంది SI ఇమ్మాన్యుయేల్ & టీం, జిల్లా బాల పరిరక్షణ విభాగము POలు కృష్ణవేణి, హరికృష్ణ, సంజీవ, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ నరేష్, సఖి (OSC) CA లావణ్య, DHEW DMC రమాదేవి ఆయా విభాగాల క్షేత్ర స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోదకాలు నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

**నూలు పురుగు దినోత్సవం విజయవంతం చేయాలి**

**పిసి, పిఎన్డిటి, లపై సమీక్ష సమావేశం**

**ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన బోదకాలు నివారణ చర్యలు, జాతీయ నులిపురుగు దినోత్సవం పంపిణీ, పిసి, పిఎన్డిటి యాక్ట్ లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ, బోదకాలు నివారణ కార్యక్రమంపై, ఈనెల 10 నుండి 25 వరకు ప్రత్యేక కార్యచరణ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు, జిల్లాలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బయ్యారం, గార్ల, ముల్కనూర్, కోమట్ల గూడెం, గంగారం, కొత్తగూడ, మండలను ఎంపిక చేసి ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకోసం, ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, సన్నాహక సమావేశాలు నిర్వహించి రెండు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రత్యేకంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్ లలో కార్యచరణ నిర్వహించాలని ఆ తేదీలలో జరుగుతున్న కార్యక్రమాలను వారి పర్యటనలో ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. బోదకాలు నివారణ చర్యలు, నూలు పురుగు పంపిణీ కార్యక్రమం తగిన జాగ్రత్తలు వహిస్తూ ప్రభుత్వ సూచించిన ప్రకారం పంపిణీ చేయాలని ఆయన సూచించారు. ముందస్తుగా పంపిణీ చేయు గ్రామాలు, వార్డులలో విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలందరికీ సమాచారం అందించాలని, టామ్ టామ్ నిర్వహించాలని, ప్రత్యేక కళాజాత బృందాలతో విస్తృత ప్రచారం గావించి చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యశాఖ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, స్త్రీ సంక్షేమ శాఖ, అన్ని సంబంధిత శాఖలు భాగస్వాములు అవుతూ ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్త, ఆశ, ఆర్ బి ఎస్ కే సిబ్బంది ద్వారా కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులలో అక్రమ లింగ నిర్ధారణ, పరీక్షలు స్కానింగ్లు చేయకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, సూచించారు. ప్రభుత్వ సూచనల ప్రకారం ఆసుపత్రుల నిర్వహణ జరపాలని అందుకు క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ లో వినతులను పరిశీలించి పరిష్కరించాలి

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్ జిల్లా, ఆగస్ట్ 04 (తీన్మార్ న్యూస్): గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మండలం ఓటాయి (రెన్యా తండ) కు చెందిన మాలోత్ సంగీత ఇందిరమ్మ ఇల్లు సర్వే లో తమకు ఇల్లు మంజూరు కాలేదని సర్వే చేయించి తమకు ఇల్లు మంజూరు చేయగలరని కోరారు. నెల్లికుదురు మండలం రావిరాల కు చెందిన గుండె వెంకన్న తను వికాలంగుడనని చార్జింగ్ సైకిల్ ఇప్పించగలరని కోరారు. గార్ల మండలం బాలాజీ తండాలో గల భూమి తనకు పసుపు కుంకుమల కింద ఇతర వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఇచ్చిన భూమిని సాగు చేసుకుంటుండగా కొందరు వ్యక్తులు తమకు తెలియకుండా ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టా చేయించుకున్నారని ఇప్పుడు తమను వ్యవసాయం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని ధరావత్ సుశీల కోరారు. గార్ల మండలం బుద్దారం తండ గ్రామానికి చెందిన భూక్య రాందాస్ 2020 సం.లో సీతారామ ప్రాజెక్ట్ కింద తమ భూములు కోల్పోయి ఇంతవరకు డబ్బులు రాలేదని, తమ చుట్టు ప్రక్కల రైతులకు అందరికి డబ్బులు వచ్చాయని తమకు రావాల్సిన డబ్బులను ప్రభుత్వ నుండి ఇప్పించాలని కోరారు. గార్ల మండలం మర్రిగూడానికి చెందిన బానోత్ నవీన్ నాయక్ తమ తండ్రి ఆరోగ్య పరిస్థితి సరిగా లేనపుడు కొందరు వ్యక్తులు తమ తండ్రి పేరున ఉన్న భూమిని అక్రమంగా పట్టా పాసు పుస్తకాన్ని పొందారని అట్టి పాసు పుస్తకాన్ని రద్దు పరచి తమకు న్యాయం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి (130 ) దరఖాస్తులను సత్వర చర్యలకై సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఎ మదుసూదన రాజు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.డి.గ్రౌండ్ వాటర్ సురేష్, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఇంచార్జి డి.బ్ల్యు.ఓ శిరీష, బి.సి, ఎస్.సి,మైనారిటీ అభివృద్ధి అధికారులు నరసింహస్వామి, శ్రీనివాస రావు పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల అధికారి శ్రీ మన్నారాయణ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల ఎల్.డి.ఎం. రాజేశ్వర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూ భారతి జిల్లా కో.ఆర్డినేటర్ సురేష్, పలు మండలాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.'

# ముంపును సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమయాత్తం కావాలి

## రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి




వరంగల్ జిల్లా, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు

అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయాత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిడబ్ల్యు ఎంసీ ప్రధాన కార్యాలయంలో అరవింద్ కుమార్ వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహేత్ బాజ్ పాయి లతో కలసి గ్రేటర్ వరంగల్ నగరంలో వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు."ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు.అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నగరంలోని ప్రధాన నాలల స్థితిగతులు, పూడికతీత పై సమీక్షిస్తూ వరద నీరు నిలువకుండా నాలాల్లోకి పంపేలా ముందస్తుగా పనులు చేయాలన్నారు. బయటి నుంచి వచ్చే వరద నీటిని దారి మళ్లించేలా చూడాలని, జిల్లాలో బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించబడే డిఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయిలో 6 ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని అత్యవసత్యవసర పరిస్థితుల్లో ఈ బృందాలను వినియోగించుకోవాలని అన్నారు. దీంతో పాటుగా ఆపద మిత్ర వాలంటీర్ల సేవలు కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా, సైరన్ ద్వారా నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులతో వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొన్నచో సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది, వాహనాలు, డ్రైనేజీ పరికరాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్ధవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో డి.ఆర్ ఎఫ్ బృందాలతో పాటు ఆపద మిత్ర వాలంటీర్ల సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకునున్నట్లు, అన్ని చెరువుల ఎఫ్ టి ఎల్ మ్యాప్పింగ్ చేస్తున్నట్లు తెలిపారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ లో గల 193 లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహణతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టుటకు అప్రమత్తంగా ఉంచడం జరిగిందన్నారు. డిఆర్ ఎఫ్ సిబ్బందితో పాటు అసిస్టెంట్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్, కార్మికులతో ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందన్నారు. బల్దియా కమిషనర్ చాహేత్ బాజ్ పాయి మాట్లాడుతూ కార్పొరేషన్ కు చెందిన సమాచారాన్ని అందజేయడానికి నగర వ్యాప్తం గా 5 ప్రాంతాల్లో వేరియబుల్ మెసేజ్ డిస్ప్లే బోర్డ్ సమాచారాన్ని ప్రదర్శిస్తూ ప్రజలకు అప్రమత్తం చేయడం జరుగుతున్నదని, బల్దియా ప్రధాన కార్యాలయంలో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1980 ఫోన్ నెం :9701999645, వాట్స్ అప్ నెం: 9701999676 ద్వారావర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు. ప్రజలకు పబ్లిక్ అనౌన్స్ మెంట్ ద్వారా కూడా సమాచారం అందిస్తూ ఐ సి సి సి ద్వారా ఎప్పటికపుడు వర్షపాత తీవ్రత ను గుర్తిస్తూ క్షేత్ర స్థాయిలో ఉండే అధికారులకు సమాచారం అందజేసి పరిష్కరించేలా చూస్తున్నట్లు, 100 కార్యాచరణ లో భాగం గా సి డి ఏం ఏ సూచించినట్లు డ్రైన్ లకు మెష్ లు ఏర్పాటు చేస్తూ లోతట్టు ప్రాంతాల్లో ఎప్పటికపుడు డీ వాటరింగ్ , శానిటేషన్ కు సంబంధించి డ్రైన్ లలో ఎప్పటికపుడు చెత్త తొలగింపు ప్రక్రియ భారీ వర్షాలు కురిసే క్రమంలో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ అన్నారు. శిథిల భవనాలకు నోటీసులు జారీ, వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి నయీమ్ నగర్ నాలా రాజాజీ నగర్ కల్వర్టు, ప్రెసిడెంట్ పాఠశాల నుండి నయీమ్ నగర్ వరకు రిటర్నింగ్ నిర్మించిన రిటైనింగ్ వాల్, జవహర్ నగర్, సమ్మయ్య నగర్, భద్రకాళి చెరువు ఎఫ్ టి ఎల్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు రవిందర్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్, డిఆర్ ఎఫ్, టౌన్ ప్లానింగ్, స్మార్ట్ సిటీ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కల లక్ష్య సాధనకు కృషిచేయాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): వన మహోత్సవంలో మొక్కల లక్ష్య సాధనకు కృషిచేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష నిర్వహించారు. 2025-26 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారీగా వన మహోత్సవంలో నాటాల్సిన మొక్కల లక్ష్యాలు, సాధించిన ప్రగతి పై సమీక్షించి, జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

2025 సంవత్సరానికి వన మహోత్సవంలో భాగంగా జిల్లా లక్ష్యం 31 లక్షల 4 వేల 272 కాగా ఇప్పటివరకు 10 లక్షల 87 వేల 11 మొక్కలు నాటి 9 లక్షల 8 వేల 272 మొక్కలకు జియో ట్యాగింగ్ చేసినట్లు, నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేస్తూ వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 5 లక్షల 61 వేల 115 మొక్కలు ఇంటింటికి పంపిణీ చేయబడ్డాయి. ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. సంక్షేమ హాస్టల్ పరిధిలో కిచెన్ షడ్ మొక్కలు, అశోక, బోగేన్విలియన్, ఉసిరి, కరివేప, గోరింటాకు, కదంబ చెట్లు, ముఖ్యంగా అవకాడో తదితర పండ్ల మొక్కలు, వేప, రాల చెట్టు, జమ, సీతాఫలం,మామిడి తదితర చెట్లను నాటాలని, కలెక్టర్ పలు సూచనలు చేశారు. మహా నగరపాలక సంస్థ, పురపాలికల ఆధ్వర్యంలో కూడా లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని ఆదేశించారు. తదుపరి నిర్వహించే సమావేశానికి కేటాయించిన లక్ష్యాలను ఆయా శాఖలు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఎఫ్ఓ కృష్ణమాచారి, డిఆర్ఓ విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, డి సి ఓ నీరజ, డి డబ్ల్యు ఓ రాజమణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కలెక్టర్ తనిఖీ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): కరకగూడెంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ పాఠశాల లోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది మరియు మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న సదుపాయాలు విద్య బోధన ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో బాలికలకు సమగ్ర విద్యను అందించడంలో కస్తూరిబా బాలికల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన వసతులు, భద్రతా ప్రమాణాలు, ఆరోగ్యకరమైన ఆహారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రతి విద్యార్థి చదువులో ఉన్నత స్థాయికి చేరేందుకు అవసరమైన పరిసర వాతావరణం పాఠశాలలో ఉండాలి. మౌలిక వసతుల కల్పనలో రాజీ ఉండరాదు కలెక్టర్ స్పష్టం చేశారు.పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలి. మరియు విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలి అని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు, ఉసిరి మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. విద్యార్థులకు ఔషధ మొక్కలు పై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ నిర్మించాలని దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కరకగూడెంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాలలో ఏర్పాటుచేసిన తరగతి గదిలు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యత్యా సంవత్సరంలో నవోదయ పాఠశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి మంజుల, తాసిల్దార్ ఘంటా ప్రతాప్, డిప్యూటీ తాసిల్దార్ కాంతారావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్ మరియు ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పలు విజ్ఞాపన లు, ఫిర్యాదుల దరఖాస్తు లను స్వీకరించారు. అందులో కొన్ని దరఖాస్తులు ఈ విధంగా ఉన్నాయి. మరిగడి లో చెరువు పూడ్చి వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్, ప్రియాంక,కిష్టయ్య లు దరఖాస్తు అందించారు. బచ్చన్న పేట మండలం బచ్చన్నపేట కు చెందిన చల్లా వసంత తాము నిరు పేదలమని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరింది. లింగాల ఘన్పూర్ మండలం నెల్లుట్లకు చెందిన సంభోజు నరసింహస్వామి తనదర ఖాస్తు అందిస్తూ...తన భూమిని ఇతరులు పట్టా చేయించుకు న్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. జనగామ పట్టణం లోని సాయి నగర్ కు చెందిన బంధారపు లక్ష్మయ్య మిషన్ భగీరథ కనెక్షన్ ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరిగతిన సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ డే లో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

**అర్హతకు మించి వైద్యం చేయరాదు**

**ఆర్.ఎం.పి వైద్యులతో సమీక్షా సమావేశం**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**




మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డి.ఎస్.పి తిరుపతిరావు, ఐఎంఐ అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, సి డబ్ల్యు సి మెంబర్స్, సంబంధిత వైద్య అధికారులు, లతో కలిసి జిల్లాలోని ఆర్ఎంపి లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో లింగ నిర్ధారణ పరీక్షలు, అర్హతకు మించి వైద్యం చేయడం అని తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ సూచనల ప్రకారం మాత్రమే వైద్య సేవలు కొనసాగించాలని ఆయన అన్నారు, కొన్ని కొన్ని సందర్భాలలో క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి సెంటర్లను సందర్శించగా అనధికారికంగా వైద్య సేవలు కొనసాగిన దృశ్యాలను గమనించడం జరిగిందన్నారు, అట్టి చర్య ఎట్టి పరిస్థితుల్లో చేయరాదని ఆయన ఆర్ఎంపి వైద్యులను ఆదేశించారు. డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి వైద్యుల సేవలు బాధ్యతాయుతంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలి అని చెప్పారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవలు అందించారని వారికి గుర్తుకు చేశారు. సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, మెంబర్స్ పరికిపండ్ల అశోక్, అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, సంబంధిత వైద్యుడు ప్రోగ్రాం అధికారులు ఆర్ఎంపి వైద్యులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కె ప్రసాద్, రాజు,సిబ్బంది ఆర్ఎంపి వైద్యుల సంఘం నుండి రవీంద్రాచారి, నజీర్, అధిక సంఖ్యలో ఆర్ఎంపి, పి ఎం పి వైద్యులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల . నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 90 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్ అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదింటి సొంతకల నెరవేరుతుంది


**నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి**

**నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



గీసుగోండ, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): సోమవారం గీసుగోండ మండలం కొమ్మల,విశ్వనాథపురం, మరియాపురం, శాయంపేట గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల తీరును అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా అన్ని విధాలుగా అధికారులు సహకరించాలన్నారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యధిక ధరలకు ఇసుక సరఫరా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.



# తనువు విడిచిన విద్యార్థి తప్పు ఎవరిది?

తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల స్థాయిలో, చదువుల ఒత్తిడికి తట్టుకోలేక ఎంతోమంది యువత జీవితం మీద ఆశ కోల్పోతున్నారు. ప్రతి సంవత్సరం పది, ఇరవై కాదు వందల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఈ దారుణ వాస్తవం మన సమాజం, విద్యా వ్యవస్థ, తల్లిదండ్రుల బాధ్యతా భావాన్ని ప్రశ్నించే స్థితికి వచ్చింది.

ఇంకా చదువుకోవాలంటే భయంగా ఉంది, నేను నేర్చుకోలేకపోతున్నాను.. అమ్మా నాన్నా నన్ను క్షమించండి

ఇదే చివరి సందేశంగా, బాగుపడే అవకాశం ఉన్న యువత మనం కోల్పోతున్నాం. చదువు అనే పవిత్రమైన పదం ఇప్పుడు విద్యార్థులకు భయపదకంగా మారింది. జీవితాన్ని వెలిగించాల్సిన విద్య, ఎందుకు చీకట్లో ముంచుతోంది?

ఒక విద్యార్థి ఉదయం నాలుగు గంటలకే లేచి, రాత్రి పది గంటల వరకు ఒక మెషీన్లా చదివే విధంగా షెడ్యూల్ చేస్తే అతని వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, భావోద్వేగాల స్థానమే ఎక్కడ ఉంది? అతని ఆనందం, కలలు, విశ్రాంతి అన్నీ పాఠ్యపుస్తకాల మధ్య రేకుల్లా తుడిచిపెట్టినట్లు పోతున్నాయి. చదువు అనేది నేర్చుకోవడం కోసం, జీవన నైపుణ్యాల కోసం ఉండాలి. కానీ అది ఇప్పుడు గడియారాన్ని లెక్కపెట్టే బాధగా మారింది.

ప్రత్యేకించి ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు వారి 100% రిజల్ట్, స్టేట్ టాపర్ మా కళాశాల నుంచే అనే ప్రకటనల కోసం విద్యార్థుల జీవితాన్ని సర్వస్వంగా వాడుకుంటున్నాయి. పబ్లిక్ ప్రాపర్టీ కంటే తక్కువ స్థాయిలో కూడా విద్యార్థులను గౌరవించకపోవడం, వారిని టార్గెట్ ర్యాంక్ల కోసం ఒత్తిడికి గురిచేయడం, మానవ సంబంధాలే లేకుండా ఒక పరీక్షల యంత్రంగా మలచడం ఇవన్నీ విద్య అనే మహత్తరమైన భావనను మట్టికరిపిస్తున్నాయి.

ఈ కాలేజీల విధానం వింటే మనస్సే కలచిపోతుంది. నువ్వు ఈ టెస్టులో పాస్ కాకపోతే తల్లిదండ్రులకు ఫోన్ చేస్తాం, తక్కువ మార్కులు వస్తే వర్స్ట్ సెక్షన్లో పెట్టేస్తాం, మరెక్కడైనా అడ్మిషన్ తీసుకో వంటి బెదిరింపులు ఇవే వారి భవిష్యత్తు నిర్మించాల్సిన గురువుల మాటలైతే, విద్యార్థులు దిక్కుతోచని స్థితిలోకి ఎందుకు వెళ్లరు?

అంతే కాదు, తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశాలు పరిమితమయ్యాయి. విద్యార్థుల అనుభవాలు, భావోద్వేగాలు, అభిరుచులు అన్నీ అణగిపోతున్నాయి. సమస్య చెప్పుకునే వేదిక లేదు. నాలో ఏదో తేడా ఉంది, నేను ఎందుకు ఇతరుల్లా చదవలేకపోతున్నాను? అనే స్వీయ సందేహాలు విద్యార్థులను మానసికంగా నశింపజేస్తున్నాయి. ఇవన్నీ కలిసినప్పుడు ఒక విద్యార్థికి అసలు బతకాల్సిన ఉత్సాహం మిగలదు. అది జీవితానికి శాపంగా మారుతుంది. మనం ఒక యుగాన్ని నిర్మించాలనుకుంటున్నాం కానీ చదువు పేరుతో మనం ఆ యువతని నాశనం చేస్తున్నాం. ఇది వ్యక్తిగతంగా ఒక్కరి బాధ కాదు, సమాజం మొత్తానికి ఒత్తిడిగల హెచ్చరిక.

ఒక విద్యార్థి ఆత్మహత్య వెనక ఒక్క పరీక్ష ఫెయిలు కాదు, కళాశాల ఒత్తిడి, తల్లిదండ్రుల అంచనాలు, గురువుల విమర్శలు, మానసిక ఒంటరితనం అన్నీ కలిసివుంటాయి. నీవు సరిగా చదవడం లేదనిపిస్తోంది, మా గౌరవాన్ని నాశనం చేస్తున్నావు, నీ వల్ల నేను మిగిలిన తల్లిదండ్రులముందు తలవంచుకోవాలి ఇవన్నీ ప్రేమగా చెప్పిన మాటలు కావచ్చు, కానీ ఒక్క పిల్లోడి మనసులో అవి ఏ పిరికితనాన్ని పెంచుతున్నాయో మనం ఊహించలేము. చదువు అనేది ఎప్పటికీ ఒత్తిడిగా ఉండకూడదు. విద్యార్థులు బలంగా, ఆనందంగా, స్వేచ్ఛగా ఎదగాలంటే చదువును మానవతా విలువలతో కలిపి పోషించాల్సిన అవసరం ఉంది. ప్రతి కళాశాలలో మానసిక కౌన్సిలింగ్ ఉండాలి. విద్యార్థి పరీక్షల్లో విఫలమయ్యాడంటే ఇంకోసారి ప్రయత్నించు అనే శబ్దం వినిపించాలి, ఇంకెందుకు బతుకుతున్నావు? అన్న మాట కాదు.



సోరుపాక అనిల్ కుమార్
కాకతీయ యూనివర్సిటీ

అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రతిష్టాపాలిత లక్ష్యాల కోసం ఉపయోగించే టూల్స్ ల కాకుండా, మనుషులుగా చూడాలి. మార్కుల కన్నా ముందు మనిషిత్వం, విజ్ఞానం కన్నా ముందు విశ్వాసం అవసరం. ఒక్క పరీక్షలో ఫెయిలైతే జీవితమంతా ఫెయిలైపోయినట్టు భావించే దశకు విద్యార్థిని తీసుకెళ్లొద్దు.

మనమందరం కలిసి ఈ విద్యా వ్యవస్థను పునరాలోచించాలి. విద్యార్థి మానవ హక్కులను కాపాడాలి. మనోబలాన్ని, వ్యక్తిత్వాన్ని పెంచేలా విద్యను రూపుదిద్దాలి. చదువు అనేది ఒక వేదం అది చైతన్యానికి, అభివృద్ధికి మార్గం చూపాలి. కానీ అదే వేదం ఒక మృత్యుసమచారంగా మారడం అత్యంత భయంకరమైన విషాదం.

మనం విద్యార్థిని పుస్తకాల్లో కూర్చోపెట్టి పరీక్షల బలిగొంపులో నెట్టకూడదు. మనం ఒక జీవితాన్ని బ్రతికించాలి. ఒక్క పరీక్ష ఓటమి కాదు ఒక జీవితానికే తలవంచే సందర్భం కూడా కాదు. అందుకే, ఇప్పుడు ఓ మార్పు అవసరం. మరింత ఆలస్యం చేస్తే మరో విద్యార్థి కలలు చిత్తుగా మారతాయి.

# మ్యాచ్‌లో మహ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించాడు

## ఇంగ్లాండ్ గడ్డపై భారత జట్టు మరుపురాని విజయం

## సిరాజ్ ఆటతీరుపై తెలంగాణ డీజీపీ జితేందర్ హర్షం వ్యక్తం



హైదరాబాద్, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): లండన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టెస్టులో భారత్ జట్టు అద్భుత విజయం సాధించింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఆరు పరుగుల తేడాతో ఇండియా గెలుపొందింది. భారత బౌలర్లు ఏ మాత్రం అధైర్యపడకుండా అద్భుతంగా పోరాడారు. ఒక్కో వికెట్టూ పడగొడుతూ ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టారు. ఆఖరి రోజూ మరింత విజృంభించి ఇంగ్లాండ్ చేతిలోంచి మ్యాచ్‌ను లాగేసుకున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో మహ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించారు. కీలక మ్యాచ్‌లో ఏకంగా ఐదు వికెట్లు తీసి ఇంగ్లాండ్ గడ్డపై భారత జట్టు మరుపురాని విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. అయితే సిరాజ్ ఆటతీరుపై తెలంగాణ డీజీపీ జితేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. డీఎస్పీ సిరాజ్ అద్భుతంగా పోరాడారు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. భవిష్యత్‌లో జట్టు మరిన్ని విజయాలు అందించాలి. ప్రతీ విజయంలో ఆయన కీలక పాత్ర పోషించాలి. ఇవాళ మ్యాచ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఐదు వికెట్లు తీసి జట్టును గెలిపించిన సిరాజ్‌కు అభినందనలు అని డీజీపీ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.

# పరీక్ష పే చర్చ' 3.53 కోట్ల రిజిస్ట్రేషన్లు

న్యూ ఢిల్లీ, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మక చొరవ, పరీక్షా పే చర్చా 'ఒక నెలలో సిటిజన్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో అత్యధిక మంది నమోదు చేసుకున్నారు' అనే గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌తో సత్కరించబడింది. ఈ గుర్తింపు %వీఎ+శీజ% ప్లాట్‌ఫామ్‌లో నిర్వహించిన ఎనిమిదవ ఎడిషన్ కార్యక్రమంలో మూడు కోట్ల 53 లక్షల రిజిస్ట్రేషన్లతో సాధించిన విజయానికి నిదర్శనం. పరీక్షా పే చర్చ అనేది శ్రీ మోదీ నేతృత్వంలో రూపొందిన ఒక ప్రత్యేకమైన వేదిక, దీనిలో ప్రధానమంత్రి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో నేరుగా సంభాషిస్తారు. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో అధికారిక గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను అధికారికంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రైల్వేలు మరియు ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి అశ్విని వైష్ణవ్ మరియు ఇతరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా శ్రీ ప్రధాన్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఒత్తిడిని అభ్యాస ఉత్సవంగా మార్చడం ద్వారా పరీక్షా పే చర్చను జాతీయ పరీక్షా విధానంగా పునర్నిర్వచించారని అన్నారు. 2025లో అన్ని మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పరీక్షా పే చర్చ యొక్క ఎనిమిది ఎడిషన్‌లను 21 కోట్లకు పైగా వీక్షకులు వీక్షించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, శ్రీ వైష్ణవ్ పరీక్ష పే చర్చ అనేది విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను ఒకచోట చేర్చి, శ్రేయస్సు మరియు ఒత్తిడి లేని అభ్యాసాన్ని ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేకమైన చొరవ అని అభివర్ణించారు. ఈ అమృత్ కాలంలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న విస్తృత శ్రేణి కెరీర్ అవకాశాలను ఆయన హైలైట్ చేశారు మరియు అత్యధిక రిజిస్ట్రేషన్లకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఈ చొరవపై బలమైన ప్రజల నమ్మకాన్ని ప్రదర్శిస్తుందని అన్నారు.

# వర్షాలపై సీఎం స్పెషల్ మీటింగ్

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వరద నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. రానున్న రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీవర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. వర్షాల కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. విపత్తు సహాయక బృందాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఏ పరిస్థితిలోనైనా తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# బీసీ రిజర్వేషన్లపై కవిత దీక్ష విరమణ

హైదరాబాద్, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బీసీ రిజర్వేషన్ సాధన కోసం హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 72 గంటల నిరాహార దీక్ష తలపెట్టిన విషయం తెలిసిందే. ధర్నాచౌక్ వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడటంతో దీక్షను విరమించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో కవిత దీక్ష విరమించారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ దీక్షను విరమిస్తున్నానని, లోకల్ బాడీ ఎన్నికలకు బీసీ రిజర్వేషన్ జరగకుండా వెళ్తే ఎన్నికలను ఎలా ఆపాలో తమకు తెలుసన్నారు. బీసీ బిల్లు సాధన కోసం తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. నిరాహార దీక్ష చేసేందుకు సోమవారం సాయంత్రం 5 గంటల వరకే పర్మిషన్ ఉండగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో ధర్నా చౌక్ వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇదే సమయంలో భారీ వర్షం కురవడం, హైకోర్టు ఆదేశాలతో కవిత దీక్షను విరమించారు.

# జారండ్ మాజీ సీఎం మృతిపట్ల కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం

హైదరాబాద్, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): జారండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించిందన్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు. కీలకమైన దశలో తమ ఆందోళనలకు సంఘీభావం తెలపడం మాకు అదనపు బలాన్ని ఇచ్చిందన్నారు. సోరెన్ దార్శనికత, విలువలు ఎప్పటికీ నిలిచి ఉంటాయని, ఆయన కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. భారత రాజకీయాల్లో ఒక మహోన్నత వ్యక్తి, గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం కోసం అవిశ్రాంత పోరాట యోధుడు, జారండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ఆయన మరణం కేవలం వ్యక్తిగత నష్టం కాదు. ఇది న్యాయం, గుర్తింపు, గౌరవం పట్ల అచంచలమైన నిబద్ధతతో ఏర్పడిన ఒక శకానికి ముగింపును సూచిస్తుంది. తెలంగాణ ఉద్యమ గందోరగోళ పరిస్థితుల్లో అరుదైన దృఢ నిశ్చయంతో మాకు తోడుగా నిలిచారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో ఆయన సంఘీభావం, తెలంగాణ ఆందోళనకు నైతిక ప్రోత్సాహం కీలకమైన సమయంలో మాకు బలాన్ని ఇచ్చాయి. జారండ్ కోసం ఇదే మార్గంలో నడిచినందున ఆయన తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నారు. తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబం తరపున హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. శిబు దార్శనికత, విలువలు మన సమిష్టి మనస్సాక్షిలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రూ. 792 కోట్లతో "పాన్" 2.0 ప్రాజెక్ట్

న్యూ ఢిల్లీ, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం పాన్ 2.0 ప్రాజెక్ట్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రూ. 792 కోట్ల కాంట్రాక్ట్ విలువతో ఈ ప్రాజెక్ట్ పనులను ప్రముఖ కన్సల్టింగ్, డిజిటల్ సొల్యూషన్స్ సంస్థ ఎల్‌టీఐమైండ్‌ట్రీకి అప్పగిస్తున్నట్టు ఆదాయపు పన్ను శాఖ వెల్లడించింది. ఈ ప్రాజెక్టును వచ్చే 18 నెలల్లో పూర్తి చేయనున్నారని ఆ శాఖ వర్గాలు తెలిపాయి. పాన్ 2.0లో భాగంగా సేవల నాణ్యతను మెరుగుపరచడం, వేగవంతమైన సేవల డెలివరీ, ఫిర్యాదుల పరిష్కారాలను మెరుగుపరచడానికి పాన్, టాన్ ప్రక్రియలను సులభతరం చేయనున్నారు. ఇది పాన్, ట్యాన్‌కి సంబంధించిన విషయాలను సమగ్రంగా నిర్వహిస్తుంది. వీటిలో పాన్, టాన్ కేటాయింపు, అప్‌డేట్, ఆధార్-పాన్ లింకింగ్, ఆన్‌లైన్ పాన్ వ్యాలిడేషన్ మొదలైన వాటిని ఒక్క చోటే లభించేలా రూపొందిస్తారు. ప్రస్తుతం మూడు వేర్వేరుగా ఉన్న పోర్టల్‌లు ఏకీకృతం అవుతాయి. కాగా, గతేడాది కేంద్రం పాన్‌ను అన్ని ప్రభుత్వ సంస్థల డిజిటల్ వ్యవస్థల్లోనూ సాధారణ గుర్తింపు కిందకు మార్చేందుకు గానూ పాన్ 2.0 ప్రాజెక్టును ప్రకటించింది. దీనికోసం పలు కంపెనీలు బిడ్డింగ్‌లు వేయగా, ఎల్‌టీఐమైండ్‌ట్రీ రూ. 792 కోట్లకు దక్కించుకున్నట్టు తెలుస్తోంది.

# సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను కలిసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను వరంగల్ ఎన్ఐటి వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించి స్వాగతం పలికారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 181 అర్జీలు



హనుమకొండ జిల్లా, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్):లి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 181అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీలపై కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అప్పటికప్పుడే జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ఉదయం నిద్ర లేవగానే ఈ ఒక్క పని చేస్తే చాలు..

## ఏ వ్యాధి మీ దగ్గరకు రాదు.!

వర్షాకాలంలో సాధారణంగా రోగాలు వచ్చే అవకాశం ఎక్కువ. ఎందుకంటే, ఈ కాలంలో వాతావరణంలో తేమ పెరిగి, దోమలు, ఈగలు, ఇతర క్రిములు వృద్ధి చెందుతాయి. వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, కామెర్లు, జలుబు, దగ్గు వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. కాబట్టి, వర్షాకాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. అయితే, వర్షాకాలంలో ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగితే ఆరోగ్యానికి మంచిదని, ఎలాంటి రోగాలు రావని చాలా మంది అంటారు. అయితే ఇందులో నిజమెంత? వర్షాకాలంలో వేడి నీరు ఎందుకు తాగాలి? అలా తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? అనే విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..



**జీర్ణశక్తి పెరుగుతుంది**

వర్షాకాలంలో వేడి నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. మీరు వేడి నీరు తాగినప్పుడు, శరీరం నుండి పేరుకుపోయిన విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కడుపును శుభ్రపరుస్తుంది. అంతేకాకుండా గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. వర్షాకాలంలో కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారికి, వేడి నీరు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

**కఫం నుండి ఉపశమనం**

గోరువెచ్చని నీరు తాగడం వల్ల గొంతు, ఛాతీలో చిక్కుకున్న శ్లేష్మం తొలగిపోతుంది. అంతే కాదు, ఇది శ్వాసను కూడా సులభతరం చేస్తుంది. వర్షాకాలంలో జలుబు, దగ్గు సర్వసాధారణం కాబట్టి అలాంటి సందర్భాలలో గోరువెచ్చని నీరు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గొంతును ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇన్ఫెక్షన్లు మరింత తీవ్రం కాకుండా నిరోధిస్తుంది. అదనంగా, గోరువెచ్చని నీరు చర్మానికి కూడా మంచిది.

**శరీర నిర్విషీకరణ**

చాలా మంది ఉదయం నిద్ర లేవగానే నిమ్మరసం, తేనె కలిపిన గోరు వెచ్చని నీరు తాగుతారు. ఇది బరువు తగ్గడానికి సహాయపడటం మాత్రమే కాకుండా శరీరానికి శక్తిని ఇస్తుంది. వర్షాకాలంలో కూడా ఈ పద్ధతిని కొనసాగించవచ్చు. ముఖ్యంగా బయటి ఆహారం ఎక్కువగా తిన్నప్పుడు లేదా మన జీర్ణక్రియ చెదిరిపోయినప్పుడు గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. అలా అని ఎక్కువగా వేడి చేసిన నీరు తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. కేవలం గోరువెచ్చని నీరు రోజుకు 2 నుండి 3 సార్లు తాగితే చాలు.

# వెల్లుల్లి తొక్కలు పనికిరానివి కాదు.. ఈ వ్యాధులకు దివ్యౌషధం..!



వెల్లుల్లిని పురాతన కాలం నుండి ఆహార రుచిని పెంచడానికి, ఆయుర్వేద ఔషధంగా ఉపయోగిస్తున్నారు. వెజ్, నాన్ వెజ్ అని తేడా లేకుండా ప్రతి వంటకంలో తప్పనిసరిగా వాడుతుంటారు. కానీ మీరు వెల్లుల్లి తొక్కలను పనికిరానివిగా భావించి పారేస్తుంటే అది చాలా పొరపాటు. ఆయుర్వేదం ప్రకారం, వెల్లుల్లి రెబ్బల్లాగే వెల్లుల్లి తొక్కల్లో కూడా రోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని చాలా మందికి తెలియదు. అవి తెలిస్తే ఇంకెప్పుడూ పారవేయరని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. కాబట్టి, వెల్లుల్లి తొక్క ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి? దానిని ఎలా ఉపయోగించాలి? ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం...

**ఆస్తమా**

ఆస్తమా రోగులు వెల్లుల్లి తొక్కలను తీసుకుంటే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తగ్గి ఉపశమనం లభిస్తుంది . దీని కోసం వారు వెల్లుల్లి తొక్కలను మెత్తగా రుబ్బి ఉదయం, సాయంత్రం తేనెతో కలిపి తినాలి.

**చర్మ సమస్యలు**

దురద, తామర వంటి చర్మ సమస్యలు ఉన్నవారికి వెల్లుల్లి తొక్క చాలా ప్రయోజనకరంగా ఉంటుంది . ఇందుకోసం ముందుగా వెల్లుల్లి తొక్కలను కొన్ని గంటలు నీటిలో నానబెట్టాలి. ఆ తర్వాత దీన్ని ప్రభావిత శరీర భాగాలపై పూసి కాసేపయ్యాక నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇందులో ఉన్న యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మంపై దురద, చికాకు నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

**గాయాలకు దివ్య ఔషధం**

వెల్లుల్లి తొక్కలు గాయాలను నయం చేయడంలో చాలా సహాయపడతాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. దీని కోసం వెల్లుల్లి తొక్కలను కాల్చి వాటి బూడిదను తేనెతో కలిపి గాయంపై పూస్తే చాలు. గాయం త్వరగా నయమవుతుందని అంటారు.

**జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుతుంది**

వెల్లుల్లి తొక్కలలో ఉండే పోషకాలు జుట్టు ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతారు. ముందుగా వెల్లుల్లి తొక్కలను పొడిగా చేసి నూనెతో కలిపి జుట్టుకు రాయండి. కొద్దిసేపు అలాగే ఉంచి జుట్టును శుభ్రపరచుకోవాలి. వారానికి ఒకసారి ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గడమే కాకుండా పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తొక్కలలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి.

**జీర్ణ సమస్యలకు ఔషధం**

వెల్లుల్లి తొక్కలు యాంటీ మైక్రోబియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. అందువల్ల వెల్లుల్లి తొక్కలతో టీ తయారు చేసి తాగితే, గొంతు సమస్యలు, జలుబు, ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్లు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. అలాగే, ఈ టీ జీర్ణ సమస్యలను తగ్గించడంలో చాలా సహాయకారిగా ఉంటుందని చెబుతారు.

వెల్లుల్లి తొక్కల టీ తయారు చేసే విధానం: వెల్లుల్లి తొక్కలను నీటిలో మరిగించి వడకట్టండి. మీకు కావాలంటే రుచి కోసం కొద్దిగా తేనె కూడా జోడించవచ్చు.



# శరీరాన్ని ఫిట్‌గా ఉంచే ఆరోగ్య చిట్కాలు ఇవే.!

కొన్ని అలవాట్ల కారణంగా, చాలా మంది పదే పదే అనారోగ్యానికి గురవుతుంటారు. అయితే, ఈ ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను అనుసరించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి.. ఏ అలవాట్లు మనల్ని ఫిట్‌గా ఉండటానికి సహాయపడతాయో ఇప్పుడు తెలుసుకుందాం..

**నిద్ర- రోగనిరోధక శక్తి కోసం:**

ఆరోగ్యంగా ఉండటానికి మంచి నిద్ర చాలా ముఖ్యం. రాత్రి త్వరగా పడుకోని, ఉదయం త్వరగా నిద్ర లేవండి. మంచి నాణ్యమైన నిద్ర పొందండి. ఎందుకంటే సరిగ్గా నిద్రపోకపోతే రోగనిరోధక శక్తి కూడా బలహీనపడుతుంది. దీని కారణంగా, మీరు తరచు అనారోగ్యానికి గురవుతారు.

**ధ్యానం - మనశ్శాంతి కోసం:**

ప్రతిరోజూ పది నిమిషాలు ధ్యానం చేయండి. ఇలా ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి హార్మోన్లు నియంత్రణలో ఉంటాయి. మీ రక్తపోటు కూడా నియంత్రణలో ఉంటుంది. ఈ అభ్యాసం మీ ఒత్తిడిని తగ్గించడమే కాకుండా శరీర రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది.

**వాకింగ్:**

భోజనం తర్వాత కనీసం పది నిమిషాలు వాకింగ్ చేయడం అలవాటు చేసుకోండి. ఇలా నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా నిరోధించవచ్చు. చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటే, డయాబెటిస్‌ను నివారించవచ్చు. అలాగే, నడక జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**వ్యాయామం:**

మీరు ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. వాకింగ్, జాగింగ్, ఈత, నృత్యం వంటి ఏదైనా చేయడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.


**ఆరోగ్యకరమైన ఆహారం:**

మనం తీసుకునే ఆహారం కూడా మన ఆరోగ్యంపై చాలా ప్రభావం చూపుతుంది. కాబట్టి, ఎప్పుడూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినండి. పండ్లు, కూరగాయలు తినడంతో పాటు, మీరు డ్రై ఫ్రూట్స్, నట్స్, పప్పుధాన్యాలు, గుడ్లు, చేపలు, మొలకెత్తిన ధాన్యాలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని కూడా తినాలి. ప్రాసెస్ చేసిన, జంక్, వేయించిన ఆహారాన్ని వీలైనంత వరకు తినకుండా ఉండండి.

**చల్లటి నీటితో స్నానం:**

మీరు ప్రతిరోజూ చల్లటి నీటితో స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల మీ శరీరంలోని రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మీరు రోజంతా చురుకుగా ఉంటారు. అలాగే, రోజుకు రెండుసార్లు బ్రెష్ చేయడం అలవాటు చేసుకోండి. అదేవిధంగా, భోజనానికి ముందు, టాయిలెట్‌కి వెళ్ళిన తర్వాత మీ చేతులను కడుక్కోండి. ఇలా చేయడం ద్వారా, మీరు ఇన్ఫెక్షన్ల నుండి దూరంగా ఉండవచ్చు.

# మీ లివర్ ఎల్లప్పుడూ శుభ్రమై ఆరోగ్యంగా ఉండాలంటే.. వీటిని రోజూ తినండి!



మన శరీరంలో లివర్ అనేక రకాల విధులను నిర్వర్తిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది. శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. దీంతో శరీరం శక్తిని సరిగ్గా ఉపయోగించుకుంటుంది. పోషకాలను కూడా నిల్వ చేస్తుంది. శరీరానికి అవసరం అయినప్పుడు ఆ పోషకాలను అందిస్తుంది. అయితే మనం చేసే చాలా రకాల తప్పులు, పలు ఇతర కారణాల వల్ల లివర్ డ్యామేజ్ అవుతుంది. కొందరికి లివర్‌లో కొవ్వు పేరుకుపోయి ఫ్యాటీ లివర్ వస్తుంది. ఈ సమస్యలు ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే ఆహారంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. కొన్ని రకాల ఆహారాలను తినడం వల్ల లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు బయటకు వెళ్లి లివర్ క్లీన్ అవుతుంది.

**కాఫీ..**

లివర్‌ను ఆరోగ్యంగా ఉంచడంలో కాఫీ ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ కాఫీని తాగడం వల్ల లివర్ ఫైబ్రోసిస్, సిర్రోసిస్, లివర్ క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. లివర్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి లివర్ వాపులను తగ్గిస్తాయి. లివర్‌లో కొవ్వు పేరుకుపోకుండా చూస్తాయి. దీంతో లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. గ్రీన్ టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాటెకిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు గ్రీన్ టీలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సీడేటివ్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల రోజూ గ్రీన్ టీని సేవిస్తుంటే లివర్‌లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. ఫ్యాటీ లివర్ సమస్య తగ్గుతుంది. లివర్ పనితీరు మందగించిన వారు రోజూ గ్రీన్ టీని తాగుతుంటే ఫలితం ఉంటుంది.

**ఆకుకూరలు..**

పాలకూర, కొత్తిమీర, పుదీనా వంటి ఆకుకూరల్లో క్లోరోఫిల్ ఉంటుంది. ఇది లివర్‌లో ఉండే టాక్సిన్లను బయటకు పంపి లివర్ క్లీన్ అయ్యేలా చేస్తుంది. ఆకుకూరల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ లివర్ పనితీరును మెరుగు పరుస్తాయి. లివర్‌లో ఉండే వ్యర్థాలు బయటకు వెళ్లేలా చేస్తాయి. దీంతో లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. బ్రోకలీ, కాలిఫ్లవర్, క్యాబేజీ వంటి కూరగాయల్లో పలు రకాల సమ్మేళనాలు ఉంటాయి. ఇవి లివర్‌ను శుభ్రం చేస్తాయి. ఈ కూరగాయల్లో ఉండే గ్లూకోసైనోలేట్స్ లివర్‌లోని వ్యర్థాలను సులభంగా బయటకు పంపుతాయి. దీంతో లివర్ క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటుంది.

**చేపలు..**

చేపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. సముద్రపు చేపల్లో ఇవి అధికంగా ఉంటాయి. అందువల్ల చేపలను తింటే లివర్‌కు ఎంతగానో మేలు జరుగుతుంది. వీటిల్లో శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే కొవ్వును కరిగిస్తాయి. దీంతో లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే వాల్ నట్స్‌ను కూడా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ నట్స్‌లో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే కొవ్వును కరిగిస్తాయి. లివర్ పనితీరును మెరుగు పరుస్తాయి. ఆలివ్ ఆయిల్‌ను తరచూ వంటల్లో ఉపయోగించాలి. ఇది లివర్ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఈ ఆయిల్‌లో ఉండే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. లివర్ వాపులకు గురి కాకుండా రక్షిస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



లండన్ ఓవల్ టెస్టులో భారత్ అద్భుత విజయం సాధించింది. ఐదో మ్యాచ్‌లో నెగ్గాలంటే 35 పరుగులు కాపాడుకుంటూ, నాలుగు వికెట్లు పడగొట్టాల్సిన దశలో టీమ్‌ఇండియా అద్భుతంగా పోరాడింది. 339-6తో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్‌ను 367 పరుగులకే ఆలౌట్ చేసింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమం అయ్యింది.



# భారత్ అద్భుత విజయం

## రసవత్తరంగా సాగిన మ్యాచ్

### భారత్ 6 పరుగుల తేడాతో విన్.. ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమం

339-6తో ఐదో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్, మరో 28 పరుగులు చేసి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 367 స్కోర్?కే ఆలౌటైంది. ఐదో రోజు ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వికెట్లతో, 35 పరుగులు కావాల్సిన దశలో ఆట ప్రారంభించింది. ఈ దశలో టీమ్‌ఇండియా ఐదో రోజు తొలి ఓవర్?లోనే జెమీ స్మిత్ వికెట్ తీసింది. ఆ తర్వాత జెమ్మీ ఓవర్టన్, జోష్ టంగ్ వికెట్లు కూడా తొందరగానే కూల్చినా, గస్ అట్కిసన్ (29 బంతుల్లో 17 పరుగులు) పోరాడాడు. మరోవైపు, గాయపడిన వోక్స్ బ్యాటింగ్?కు వచ్చాడు. ఈ దశలో అట్కిసన్ పోరాడాడు. వీలుచికినప్పుడల్లా పరుగులు సాధిస్తూ, టీమ్‌ఇండియా అభిమానుల్లో గుబులు రేపాడు. కానీ, చివర్లో సిరాజ్ అద్భుత బంతికి అట్కిసన్?ను బౌల్డ్? చేసి జట్టుకు విజయం ఖరారు చేశాడు.



టీమ్‌ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 5, ప్రసిద్ధ్ కృష్ణ 4, ఆకాశ్ దీప్ 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ సిరీస్?లో తొలి మ్యాచ్?లో ఇంగ్లాండ్ నెగ్గాగ, ఎడ్జ్?బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్?లో భారత్ విజయం సాధించింది. ఇక ప్రతిష్ఠాత్మక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమ్‌ఇండియా పోరాడి ఓడింది. నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్ మరోసారి భారత్?పై పైచేయి సాధించి నెగ్గింది. దీంతో నాలుగు టెస్టులు ముగిసేసరికి ఇంగ్లాండ్ 2-1తో లీడ్?లోకి వెళ్లింది. తాజాగా లండన్ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్?లో టీమ్‌ఇండియా అద్భుతంగా పోరాడి 6 పరుగుల విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2తో సమం అయ్యింది.

**భారత్ చారిత్రాత్మక విజయానికి 5 ప్రధాన కారణాలు..**

ఓవల్ టెస్ట్‌లో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంత తక్కువ తేడాతో భారత్ విజయం సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఐదో టెస్టులో భారత్ విజయం అందుకోవడంతో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2తో డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్ కేవలం 224 పరుగులకే ఆలౌట్ కావడం నుంచి 6 పరుగుల చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం వరకు చాలా అద్భుతాలు జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత జట్టు విజయం సాధించడానికి దోహదపడిన ఐదు విషయాలు గురించి తెలుసుకుందాం. జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్ట్ ఆడటం లేదు, కాబట్టి మహ్మద్ సిరాజ్ భారత్ అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్. పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తూ, అతను మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ మానసికంగా చాలా బలంగా కనిపించాడు, అతని ప్రతి బంతి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ముప్పతిప్పలు పెట్టింది. అతని బాడీ లాంగ్వేజ్ చూసి, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్ బౌలింగ్ కూడా చాలా భిన్నంగా కనిపించింది. సాధారణంగా భారత జట్టు లీడ్ బౌలర్ బాగా రాణిస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ అతనికి మద్దతు లభించదు. ఓవల్ టెస్ట్‌లో, ఒకవైపు, మహమ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తూ 9 వికెట్లు పడగొట్టాడు, అయితే ప్రసిద్ధ్ కృష్ణ అతనికి పూర్తి మద్దతు ఇచ్చి మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్ అంతటా, భారత జట్టు యాజమాన్యం బ్యాటింగ్‌లో ప్రత్యేక వ్యూహాన్ని అనుసరించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 153 పరుగులకే 6 వికెట్లు కోల్పోగా, చివరి 4 వికెట్లు 71 పరుగులు జోడించి భారత్ గౌరవప్రదమైన స్కోరును 224కు చేర్చింది. రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి వాషింగ్టన్ సుందర్ 53 పరుగులు చేసి, భారత స్కోరును 400కి దగ్గరగా తీసుకెళ్లాడు. సుందర్ ఇన్నింగ్స్ ఆడి ఉండకపోతే, ఇంగ్లాండ్‌కు 330-340 లక్ష్యాన్ని సాధించి ఉండేది. ఐదో రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి 35 పరుగులు చేయాల్సి వచ్చింది. ఐదో రోజు కేవలం 4 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశారు. ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత, భారత జట్టుకు కొత్త బంతి అందుబాటులో ఉంది. సిరాజ్, కృష్ణ పాత బంతిని చాలాసార్లు స్వింగ్ చేస్తున్నారు, దీని కారణంగా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ ఆడలేకపోయారు. భారతదేశం కొత్త బంతిని తీసుకొని ఉంటే, బహుశా అది పాత బంతి కంటే ఎక్కువగా బౌన్స్ అయ్యేది, అటువంటి పరిస్థితిలో ఆడటం బ్యాట్స్‌మెన్‌కు ఈజీ అయ్యేది. యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌కు ముందు 8 ఇన్నింగ్స్‌లలో 323 పరుగులు చేశాడు. అదే సమయంలో, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోని చివరి 6 ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ నిరంతరం విఫలమై ఉన్నాడు. చివరగా, ఓవల్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల ఆధిక్యంలోకి వచ్చినప్పుడు జైస్వాల్ సెంచరీ చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, జైస్వాల్ 118 పరుగులు చేసి తన దాహాన్ని తీర్చుకున్నాడు. అతని కారణంగా, భారతదేశం రెండవ ఇన్నింగ్స్‌లో 396 పరుగులను చేరుకోగలిగింది.

## సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను

### మ్యాచ్ అనంతరం మహ్మద్ సిరాజ్ వ్యాఖ్యలు

4వ రోజు ముగిసేసరికి ఇంగ్లాండ్ జట్టుకు కేవలం 37 పరుగులు మాత్రమే కావాలి. ఇంకా చేతిలో నాలుగు వికెట్లు ఉన్నాయి. దీంతో మ్యాచ్ ఎక్కువ శాతం ఇంగ్లండ్‌వైపే మొగ్గుతుందని అంతా భావించారు. కానీ ఐదో రోజు జరగబోయే అద్భుతాన్ని ఊహించిన వాళ్లు చాలా తక్కువమందే ఉండి ఉంటారు. కానీ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణకు వేరే ఆలోచనలు ఉన్నాయి. ఈ ఉదయం సెషన్‌లో వీళ్లిద్దరు ఇంగ్లీష్ మిడిల్ -లోయర్ ఆర్డర్‌ను కూల్చివేశారు. చివరి ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌లో సిరాజ్ ఐదు వికెట్లు, కృష్ణ నాలుగు వికెట్లు పడగొట్టారు. ఇది దేశ టెస్టు క్రికెట్ చరిత్రలో ఉన్న గొప్ప టెస్టుల్లో ఒకటిగా నిలిచింది. “నేను ఈ రోజు నిద్ర లేచినప్పుడు నేను దీన్ని చేయగలనని నమ్మాను. అది గూగుల్ నుంచి ఒక ఫోటో తీసి, నేను దీన్ని చేయగలనని నా వాల్‌పేపర్‌గా పెట్టుకున్నాను. నేను ఆ (బ్రూక్) క్యాచ్‌ను సరిగ్గా పట్టుకొని ఉంటే బహుశా మ్యాచ్ ఇక్కడి వరకు వచ్చేది కాదు. “కానీ బ్రూక్ నిజంగా బాగా ఆడాడు. అది హృదయ విదారకమైన క్షణం.” అని సిరాజ్ అన్నాడు. విజయం తర్వాత మాట్లాడుతూ, సిరాజ్ తన ఆనందాన్ని వెల్లడించాడు. “నేను సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను. వికెట్లు లేదా పరుగులు నాకు పట్టింపు లేదు. నేను నా ప్రణాళికలకు కట్టుబడి ఉంటే, ఏదైనా జరగవచ్చని నాకు తెలుసు. ఆ క్యాచ్ - నేను కుషన్‌ను తాకానో లేదో నాకు కచ్చితంగా తెలియదు, కానీ అది మ్యాచ్‌ను మలుపు తిప్పింది, ”అని అన్నాడు. ముందుగా, తన ఇన్నింగ్స్ ప్రారంభంలోనే హ్యారీ బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌ను సిరాజ్ డ్రాప్ చేశాడు, బ్రూక్, జో రూట్‌తో కలిసి ఇంగ్లాండ్‌ను 301 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అందుకే సిరాజ్ క్యాచ్ చాలా విలువైందిగా పేర్కొన్నారు. సింగిల్ డిజిట్‌కు అవుట్ కావాల్సిన బ్రూక్ తర్వాత సిరాజ్ క్యాచ్ డ్రాప్‌తో వేగవంతమైన సెంచీర చేశాడు. బ్రూక్ బ్యాటింగ్‌ను ప్రమాదకరమైనదిగా సిరాజ్ అభివర్ణించాడు కానీ మలుపు తిరుగుతుందనే నమ్మకంతో ఉన్నాడు: “బ్రూక్ T20 మోడ్‌లోకి వెళ్లాడు. మేము విజయం నుంచి దూరంగా వచ్చినట్టు అనిపించింది. కానీ నేను నన్ను నేను చెప్పుకుంటూనే ఉన్నాను, ‘మనం ఇంకా దీన్ని గెలవగలం’ అని అన్నాడు. సిరాజ్ అత్యధిక వికెట్-టేకర్‌గా 32 సగటుతో 23 వికెట్లు పడగొట్టి సిరీస్‌ను ముగించాడు. జస్ప్రీత్ బుమ్రా పక్కన పెట్టడంతో, హైదరాబాద్ పేసర్ అత్యంత ముఖ్యమైన సమయంలో ముందుకు వచ్చి, సిరీస్‌లో భారతదేశ బౌలింగ్‌కు నాయకత్వం వహించాడు.



## విడాకులపై సైనా-కశ్యప్ యూటర్న్


ఇటీవలె విడిపోతున్నట్లు ప్రకటించిన బ్యాడ్మింటన్ జంట సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ మళ్లీ ఒక్కటయ్యారు. ఈ మేరకు “మళ్లీ ప్రయత్నిస్తున్నాం” అంటూ సైనా శనివారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. “కొన్నిసార్లు దూరం వల్ల ఉనికి విలువ తెలుస్తుంది. బంధాన్ని కొనసాగించేందుకు మేము మళ్లీ ప్రయత్నిస్తున్నాం” అని పోస్ట్‌లో పేర్కొంది. కశ్యప్‌తో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేశారు. కాగా, అంతకుముందు గత నెలలో సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ తమ ఏడేళ్ల వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్వయంగా సైనా వెల్లడించారు. ఎంతో ఆలోచించి, చర్చించిన అనంతరం తాను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సైనా ప్రకటించారు. “జీవితం కొన్ని సార్లు మనల్ని విభిన్న మార్గంలోకి తీసుకెళ్తుంది. సుదీర్ఘ చర్చలు ఎన్నో ఆలోచనల తర్వాత నేను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నాం. ప్రశాంతతను ఎంచుకున్నాం. ఈ సమయంలో మా గోప్యతకు గౌరవం ఇస్తారని భావిస్తున్నాం” అని సైనా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుండగా వీరి మధ్య స్నేహం మొదలైంది. ఆ తర్వాత ప్రేమగా మారగా, 2018లో సైనా, కశ్యప్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గత కొంతకాలంగా వరుసగా గాయాల బారిన పడిన సైనా, ఫామ్‌ను కోల్పోయారు. చివరిసారిగా 2023 జూన్‌లో ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో ఆడారు. తాను ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నట్లు గతేడాది ప్రకటించిన సైనా, కెరీర్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. సైనా ఒలింపిక్ కాంస్య పతకం, ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకింగ్‌తో ప్రపంచ ఐకాన్‌గా మారారు.సైనా అద్భుత కృషికి గానూ 2009లో అర్జున అవార్డు, 2010లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డులన్ను ఆమె అందుకున్నారు. సైనా ప్రధాన బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే కాక వివిధ ట్రోఫీలు, పతకాలను కూడా సాధించారు. క్రీడల్లో ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్‌ను కలిగి ఉన్న ఏకైక భారత మహిళా క్రీడాకారిణిగా రికార్డ్ నెలకొల్పారు. మరోవైపు, కాంపిటీటివ్ బ్యాడ్మింటన్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కశ్యప్, ఆ తర్వాత కోచింగ్‌పై దృష్టిపెట్టారు. కశ్యప్ ప్రపంచ టాప్ 10లోకి ప్రవేశించి 2014 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాన్ని గెలుచుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత ఒక భారతీయ బ్యాడ్మింటన్ ఆటగాడు కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతకం సాధించడం అదే తొలిసారి.

## కోహ్లా.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకో

### కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు



భారత్-ఇంగ్లాండ్ మధ్య కీలకమైన ఐదో టెస్టు జరుగుతున్న వేళ, విరాట్ కోహ్లిని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లిని టెస్టు క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్ నిర్ణయంపై పునరాలోచించాలని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. దేశానికి కోహ్లి అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. థరూర్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్?గా మరింది. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు కోహ్లి ప్రకటించారు.నేను ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లిని కొన్నిసార్లు మిస్ అయ్యాను. ఈ టెస్ట్ మ్యాచ్‌లో ఆయన లేని లోటు ఎంతగానో కనిపించింది. ఆయన అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యాలను పక్కన పెడితే, ఆయన ఓర్పు, అభిరుచి, మైదానంలో ప్రేరణ కలిగించే స్వభావం, ఆయన ఉనికి బహుశా ఫలితాన్ని మార్చగలిగే అంశాలు. విరాట్, దేశానికి మీ అవసరం ఉందని అన్నారు. అయితే, థరూర్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. దీంతో కోహ్లి అభిమానులు, క్రికెట్ లవర్స్ థరూర్ ట్వీట్?ను కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. చాలా మంది అభిమానులు థరూర్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, విరాట్ కోహ్లి టెస్టు క్రికెట్‌లోకి తిరిగి రావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత బ్యాట్స్‌మెన్ పటిష్టమైన ప్రదర్శన కనబరిచినప్పటికీ సగటు అభిమాని మైదానంలో ‘కింగ్ కోహ్లి’ లేని లోటు స్పష్టంగా కనిపించినట్లు శశి థరూర్ చెప్పుకొచ్చారు.36 ఏళ్ల విరాట్ కోహ్లి భారత క్రికెట్ చరిత్రలో అనేక మైలురాళ్లను అధిగమించారు. ఆయన భారత్ తరఫున 123 టెస్టు మ్యాచ్‌లు ఆడారు. ఈ మ్యాచ్‌ల్లో ఆయన 46.85 సగటుతో 9230 పరుగులు సాధించారు. టెస్టు క్రికెట్‌లో కోహ్లి బ్యాట్ నుంచి 30 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోరు 254లి (నాటౌట్). కోహ్లి భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ కూడా. ఆయన నాయకత్వంలో భారత జట్టు 68 టెస్టులలో 40 విజయాలను నమోదు చేసింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే టీమ్ ఇండియా ఓటమి పాలవగా, 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.




# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రజనీ ప్రశంసలు

'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' ఆగస్టు 14న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు- ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం. ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్దని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా-ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. ఇక ఇందులో అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందరినీ ఆకట్టు-కుంటుందని రజనీకాంత్ అన్నారు.


# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్

## వార్-2 ప్రచారంలో హృత్రిక్ రోషన్



ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్టలతో ఆడియన్స్‌లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అద్వాణీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్‌తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..!అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్‌నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్ట్‌లు చూసినవారంతా సినిమా -టైటిల్‌కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు వారియర్స్ చేసుకున్న యుద్ధం మరో 10 రోజుల్లో మీ ముందుకురానుందని ఎన్టీఆర్






# జటాధర ఫస్ట్ లుక్ అదుర్స్

సుధీర్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తేరకెక్కుతున్న ఈ సినిమాలో సుధీర్ బాబుతోపాటు బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సీ నటిస్తున్నారు. జటాధర చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తుండగా.. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేయగా. ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. 'జటాధర' మూవీకి సంబంధించిన టీ-జర్ ను ఆగస్టు 8న విడుదల చేయబోతున్నట్లు-అధికారంకంగా ప్రకటించారు . అలాగే ఓ పవర్ ఫుల్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ప్రజంట్ ఈ న్యూస్ వైరల్ అవుతుండడంతో సుధీర్ బాబు అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.

# 'స్పిరిట్' హీరోయిన్‌కి ఊరట దక్కినట్లేనా...!

ఇండస్ట్రీలో అడుగు పెట్టిన దాదాపు ఐదేళ్ల తర్వాత 'యానిమల్' సినిమాతో త్రిప్తి డిమ్రికి బ్రేక్ దక్కింది. రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాలో త్రిప్తి చిన్న పాత్రలోనే నటించింది. అయినా కూడా హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న పాత్ర కంటే త్రిప్తి పాత్రకు వెయిట్ ఎక్కువ లభించింది. అంతే కాకుండా ఆ సినిమాతో త్రిప్తి బాలీవుడ్‌లో ఒక్కసారిగా స్టార్ అయింది. యానిమల్ విడుదలకు ముందు త్రిప్తి ఇండస్ట్రీలో సగానికి పైగా తెలియదు. కానీ ఎప్పుడైతే యానిమల్ హిట్ పడిందో అప్పటి నుంచి త్రిప్తి గురించి చర్చ మొదలైంది. 2023 చివర్లో యానిమల్ సినిమాతో వచ్చిన త్రిప్తికి ఆ ఒక్క సినిమా కారణంగా గత ఏడాది అంటే 2024లో ఏకంగా మూడు సినిమాలు చేసే అవకాశం దక్కింది. త్రిప్తి వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేసింది. గత ఏడాదిలో త్రిప్తి నటించిన బాడ్ న్యూజ్, విక్కీ విద్యా కా వో వాలా వీడియో, భూల్ భులయ్యా 3 సినిమాలు విడుదల అయ్యాయి. మూడు సినిమాలు కమర్షియల్‌గా అనుకున్న స్థాయిలో ఆడలేదు. దాంతో త్రిప్తి పై మెల్ల మెల్లగా నెగిటివిటీ ప్రారంభం అయింది. ఈ ఏడాది అది కాస్త ఎక్కువ అయింది. త్రిప్తిని కావాలని కొందరు బాలీవుడ్‌కు చెందిన సీనియర్ హీరోయిన్స్ పీఆర్ టీమ్స్ టార్గెట్ చేశాయి, నెగిటివ్‌గా ప్రచారం చేస్తున్నారు అనే చర్చ మొదలైంది. ఆ సమయంలో ప్రభాస్ స్పిరిట్ సినిమా నుంచి దీపికా పదుకునేను తొలగించి త్రిప్తిని ఎంపిక చేయడంతో ఒక్కసారిగా ఆమె గురించిన చర్చ జరగడం మొదలైంది. త్రిప్తిని డీగ్రేడ్ చేస్తూ విమర్శలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. వరుసగా ఫ్లాప్స్ పడుతున్న సమయంలో, తీవ్రమైన విమర్శలు ఎదుర్కొంటున్న సమయంలో త్రిప్తికి 'ధడక్ 2' కాస్త ఊరట కలిగించిందని చెప్పాలి. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన మొదటి చిత్రం ధడక్. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోక పోయినా జాన్వీ మొదటి సినిమా కావడం వల్ల అందరికీ గుర్తుండి పోయింది. అందుకే ఆ ఫ్రాంచైజీలో లవ్ స్టోరీతో సిద్దాంత్ చతుర్వేది హీరోగా త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటించిన 'ధడర్ 2' వచ్చింది. సినిమాకు మొదటి నుంచి కూడా కాస్త నెగటివ్ ప్రచారం ఉంది. దాంతో ఓపెనింగ్ ఆశించిన స్థాయిలో అందుకోలేదు. కానీ సినిమా విడుదల తర్వాత మెల్ల మెల్లగా మౌత్ టాక్‌తో పాజిటివ్ కలెక్షన్స్ వైపు అడుగులు పడుతున్నాయి. రెండో వారంకు ఖచ్చితంగా సినిమా పుంజుకుంటుందనే నమ్మకంను మేకర్స్‌తో పాటు, బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# కియారా బికినీ అందం సీజీ కాదు, నికోల్ క్లారిటీ

హృతిక్ రోషన్ హీరోగా, ఎన్టీఆర్ కీలక పాత్రలో నటించిన వార్ 2 సినిమా విడుదలకు రెడీగా ఉంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు అయ్యాయి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో హీరోయిన్‌గా కియారా అద్వానీ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా కియారా అద్వానీ ఇప్పటి వరకు చాలా సినిమాల్లో నటించింది. చాలా సినిమాల్లో అందాల ఆరబోత చేసింది. బికినీ కూడా ధరించింది. కానీ వార్ 2 కోసం కియారా అద్వానీ ధరించిన బికినీ బాగా పాపులర్ అయింది. కియారా అద్వానీ బికినీ లుక్‌కి మొత్తం సోషల్ మీడియా ప్రపంచం షేక్ అయిన విషయం తెల్సిందే. అదే సమయంలో చాలా మంది కియారా బికినీ అందంపై విమర్శలు చేస్తూ ఉంటే, మరికొందరు సీజీ అంటూ ట్రోల్స్ చేయడం మొదలు పెట్టారు. కియారా అద్వానీ బికినీ ఫోటోలను దీపికా పదుకునే బికినీ ఫోటోలతో కంపైర్ చేస్తూ సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా హడావిడి చేస్తున్నారు. దీపికా పదుకునే అభిమానులుగా చెప్పుకుంటున్న కొందరు కియారా అద్వానీ బికినీ ఫోటోలను విమర్శించడం ఆ మధ్య జరిగింది. ముఖ్యంగా కియారా అద్వానీ బికినీ ఫోటోలు గ్రాఫిక్స్ అంటూ చాలా మంది కామెంట్స్ చేయడం, కొన్ని సాక్ష్యాలు ఇదుగో అంటూ స్క్రీన్ షాట్స్ షేర్ చేయడం, మార్ఫింగ్ షోటోలు షేర్ చేయడం చేశారు. కానీ ఎంత నెగిటివ్ ప్రచారం చేసినా కూడా కియారా బికినీ బ్యూటీకి ఏ మాత్రం క్రేజ్ తగ్గలేదు. ఆమె బికినీ ట్రీట్ సినిమాకు ఖచ్చితంగా ప్లస్ అవుతుందని మేకర్స్‌తో పాటు, సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కియారా అద్వానీ బికినీ ఫోటోలపై వస్తున్న విమర్శలకు నికోల్ లిన్‌హారెస్ కేడియా స్పందించారు. వీరు కియారా అద్వానీ యొక్క డైట్ ను చూస్తూ ఉంటారు. కియారాకు మాత్రమే కాకుండా ఎంతో మందికి డైట్ సలహాలు సూచనలు వీరు ఇవ్వడం జరుగుతుంది. కియారా ఫిట్ నెస్ గురించి వారు మాట్లాడుతూ.. ఆమె తిన్న భోజనం చాలా జాగ్రత్తగా తయారు చేయబడింది. ఆహారంలో వాడిన నూనె నుంచి చీజ్ వరకు ప్రతీది కూడా చాలా జాగ్రత్తగా తీసుకుని కుక్ చేయించాం. టిఫిక్‌లో ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న ఓట్స్ మరియు వాల్‌నట్స్ ను వాడటం జరిగింది. సహాయంగా ఉండే పలు ఆహార పదార్థాలను ఆమెకు అందించడం ద్వారా ఫిజిక్ చాలా స్టిఫ్‌గా ఉంటుందని అన్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463